ANDHRA BHOOMI SECUNDERABAD Phon No 74903

ఉదయం ★ ★ Regd: A-394.

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు 2-50

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబాయర్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం. 12 నెలలు	,,	3-00
కంపెనీలు, హెండరు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి 2 సంచిక 137 ★ సికిందరాబాద్, 1-3-1962 గురువారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గెలుపు

కేంద్ర మంత్రులు మొరార్జీ, గుల్జారీలాల్ నందా, కె. డి. మాలవీయ, మనుభాయ్ షా, ఎన్నిక



శుక్రవారంనాడు రాజీనామా సమర్పణచేసిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం అఖరు సమావేశ సందర్భంలో తీసిన ఫోటో

లోక్‌సభలో రాష్ట్ర ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన ప్రతినిధుల పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి

కాంగ్రెస్

1. రాజగోపాలరావు (శ్రీకాకుళం) 2 బి. సత్యనారాయణ (పార్వతీపురం), 3. శ్రీ పి. వి. జి. రంగారావు (చీపురుపల్లి), 4 శ్రీ విజయానంద (విశాఖపట్నం), 5. శ్రీ ఎం సూర్యనారాయణ మూర్తి (అనకాపల్లి), 6. శ్రీ ఎమ్. మత్స్యరాజు (నర్సీపట్నం), 7. శ్రీ దాట్ల సత్యనారాయణరాజు (రాజమండ్రి), 8. శ్రీ మొసలికంటి తిరుమలరావు (కాకినాడ), 9. శ్రీ బి. ఎస్. మూర్తి (అమలాపురం), 10. శ్రీ డి. బలరామరాజు (నరసాపురం), 11. శ్రీ మాగంటి అంకినీడు (గుడివాడ) 12. డాక్టర్ కె. ఎల్. రావు (విజయవాడ), 13. శ్రీ కొత్త రఘురామయ్య (గుంటూరు), 14. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (కావలి), 15. శ్రీ బి. అంజయ్య (నెల్లూరు), 16. శ్రీ సి. దాస్ (తిరుపతి), 17. శ్రీ అనంతశయనం అయ్యంగార్ (చిత్తూరు), 18. శ్రీ ఉస్మాన్ అలీఖాన్ (అనంతపురం), 19 శ్రీ జె. వి. కృష్ణారెడ్డి (హిందూపురం), 20. శ్రీ పి. వెంకటసుబ్బయ్య (ఆదోని) 21. శ్రీమతి యశోదారెడ్డి (కర్నూలు), 22. శ్రీ కె. రామేశ్వరరావు (గద్వాల), 23. శ్రీ కె. బి. ముత్యాలరావు (మహబూబ్‌నగర్), 24 డాక్టర్ జి యస్. మేల్కోటే (హైదరాబాద్) 25. శ్రీ అహమద్ మొహియుద్దీన్ (సికిందరాబాదు), 26. శ్రీమతి సంగం లక్ష్మీ బాయమ్మ (నిజామాబాద్), 27. శ్రీ హరిశ్చంద్ర పాటిల్ (నిజామాబాద్), 28, శ్రీ పల్లెర్ల హనుమంతరావు (మెదక్), 29. శ్రీ జి. నాగాయణరెడ్డి (ఆదిలాబాద్) 30, శ్రీ కె. రమాపతిరావు (కరీంనగర్), 31. శ్రీ ఎమ్.ఆర్. కృష్ణ (పెద్దపల్లి), 32. శ్రీ బాకర్ అలీమీర్జా (వరంగల్), 33. శ్రీ ఇ. మధుసూదన రావు (మహబూబాబాద్), 34. శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం).

కమ్యూనిస్టు

1. శ్రీ పి. లక్ష్మణదాస్ (మిర్యాలగూడెం) 2. శ్రీ రాచి నారాయణ రెడ్డి (నల్లగొండ), 3. శ్రీ పైఈశ్వరరెడ్డి (కడప). 4. శ్రీ ఎమ్. నారాయణస్వామి (ఒంగోలు), 5. శ్రీ కొల్లా వెంకయ్య (తెనాలి), శ్రీ మతి వీరమాచనేని విమలాదేవి (ఏలూరు), 6 శ్రీ జి. యెల్లమందా రెడ్డి (మార్కాపూర్).

శ్రీ సి. ఎల్. నరసింహారావు రాజంపేట నుంచి స్వతంత్ర పార్టీ టిక్కెట్టుపైన, శ్రీ ఎమ్. వెంకటస్వామి బందరు నుంచి ఇండిపెండెంట్ గాను గెలిచారు

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌కు ఇప్పటికే లక్షకుపైగా మెజారిటీ

మరి 3 రాష్ట్రాలలో అధికారం కాంగ్రెస్ కైవసం

అలహాబాద్, ఫిబ్రవరి 28

పూల్‌పూర్ పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి ప్రధాని నెహ్రూ అత్యధిక మెజారిటీతో లోక్‌సభకు ఎన్నికైనారు.

అలహాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అత్యధిక మెజారిటీతో లోక్‌సభకు ఎన్నికైనారు.

పూల్‌పూర్ నియోజక వర్గంలో ప్రధాని నెహ్రూ ప్రత్యర్థులలో సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా ముఖ్యుడు.

భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆయన మంత్రివర్గ సహచరులు ముగ్గురు, శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, లాల్ బహదూర్ శాస్త్రి, జి యల్. నందా అత్యధిక ఓట్ల సంఖ్యతో నేడు లోకసభకు తిరిగి ఎన్నికైనారు. నేటిరాత్రి 10 గంటల వరకు వెల్లడి ఆయిన 244 లోకసభ ఫలితాలలోను 176 స్థానాలు కాంగ్రెసుకు దక్కినవి.

ఇండిపెండెంట్లతో సహా ఇతర పార్టీల వారు 69 స్థానాలలో గెలుపొందారు. భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూపై శ్రీ రామ్‌మనోహర్ లోహియా పోటీ చేసి ఓడిపోయారు. శ్రీ మొరార్జీ భాయ్ 90,000 వోట్లు మెజారిటీతో తన ప్రత్యర్థి అయిన ఇండిపెండెంట్ అభ్యర్థిని ఓడించారు.

శ్రీ శాస్త్రి 40000 ఓట్ల మెజారిటితోను, శ్రీ నందా 25,000 ఓట్ల మెజారిటితోను గెలుపొందారు.

ఓట్ల లెక్కింపు ఇంకా పూర్తి కాకపోయినప్పటికీ రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్‌కు, ఆహార శాఖామంత్రి పాటిల్‌కు మెజారిటీ ఓట్లు అధికమయినవి. ఈ నాటి లోక్‌సభ ఫలితాలలో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులలో ప్రముఖులు శ్రీ యుతులు కె. రఘురామయ్య, పానవాజ్ ఖాన్, సర్దార్ సురజిత్‌సింగ్, పార్లమెంటరీ కార్యదర్శి ఫతేసింగ్ రావ్ గైక్వాడ్.

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పి. సి. సి. నిల అధ్యక్షులుకూడా నేడు లోకసభకు ఎన్నికైనారు

మరిమూడురాష్ట్రాలలో కాంగ్రెస్‌కు మెజారిటీ

మరిమూడు రాష్ట్రాలలో నేడు కాంగ్రెసుకు, అధికారం కైవసమైంది. ఈ రాష్ట్రాలు పశ్చిమబెంగాల్ మైసూరు ఉత్తరప్రదేశ్ 288 సభ్యులుగల మధ్య ప్రదేశ్ శాసనసభలో కాంగ్రెస్‌కు 124 స్థానాలు లభించాయి ఇతరపార్టీలు 127 స్థానాలలో గెలుపొందాయి.

ప్రధాని నియోజకవర్గంలో ఓట్ల వివరాలు

ప్రధాని లోహియాపై 64,571 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

వివరాలు: నియోజకవర్గం: పూల్ పూర్, మొత్తం ఓటర్లు:

4,09 292. పోలైన వోట్లు:
2,01,828; నెహ్రూ (కాం).
1,18,981, లోహియా (సో).
54,360; రామ్‌నరియం ఉపిరాన్ (ఆర్ ఆర్.పి.)
9,116; ఇందుదేవ్ (ఇం). 8,394
6,693, హరిశంకర్ రాయ్ (ఇం)
చెల్లని వోట్లు. 8,629

కె. డి. మాలవీయ ఎన్నిక

లక్నో, ఫిబ్రవరి 28

కేంద్ర ప్రభుత్వ పెట్రోలు శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయా బస్తీ నుంచి లోక్‌సభకు ఎన్నికైనారు.

కెన్నెడీ అభినందనలు

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 28

ప్రధాని నెహ్రూ ఎన్నికలలో విజయం పొందినందుకు తన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రెసిడెంట్ కెన్నెడీ తన అభినందన సందేశం పంపారు.

మొరార్జీ దేశాయ్ ఘనవిజయం

సూరత్, ఫిబ్రవరి 28

సూరత్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, తన ప్రత్యర్థి ఓడిపెండెంట్ అభ్యర్థి శ్రీ జస్వంత్ డాహ్ సిన్హా చౌహాన్‌ను ఓడించి. 99,000 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

కేంద్ర మంత్రి గుల్జారీ లాల్ నందా ఎన్నిక

గుజరాత్ రాష్ట్రంలోని ఖరశాంత నియోజకవర్గం నుంచి కేంద్ర ప్లానింగ్, కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తిరిగి లోక్‌సభకు ఎన్నికైనారు. ఇదే రాష్ట్రంలోని సూరత్‌నుంచి కేంద్రఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, జామ్‌నగర్ నియోజకవర్గం నుంచి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా లోక్‌సభకు ఎన్నికైనారు.

హుమాయూన్ కబీర్ గెలిచినట్టు వార్త

కలకత్తా, ఫిబ్రవరి 28

కేంద్ర సాంస్కృతిక, శాస్త్ర పరిశోధనల శాఖామంత్రి శ్రీ హుమాయూన్ కబీర్. బసీర్‌హాట్ నియోజకవర్గంనుంచి, తన కమ్యూనిస్టు ప్రత్యర్థి అబ్దుల్ రజాక్ ఖాన్‌ను ఓడించి 55,684 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని ఇక్కడి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ ఎన్నికల ఫలితం మార్చి 31వ తేదీ వరకు అధికార పూర్వకంగా ప్రకటించరు.

మార్చి 7వ తేదీకి కాంగ్రెస్ శాసనసభా పక్షనాయకుల ఎన్నిక

15వ తేదీనాటికి కొత్తప్రభుత్వాల ఏర్పాటు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

కొత్తగా ఎన్నుకొనబడిన రాష్ట్రాల విధానసభల కాంగ్రెస్ సభ్యులు మార్చినెల ఎడవతేదీన సమావేశమై తమపార్టీ నాయకులను ఎన్నుకుంటారు కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ లభించిన ప్రతి రాష్ట్రంలోను మార్చి 15వ తేదీనాటికి కొత్త ప్రభుత్వాలు ఏర్పడుతాయి.

నేడు ఇక్కడ 90 నిముషాలసేపు సమావేశం జరిపి, కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు పైవిధంగా నిర్ణయాన్ని గైకొన్నది.

రాష్ట్ర మంత్రివర్గం రాజీనామాసమర్పణ

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రివర్గం నేడు లాంఛనంగా గవర్నర్‌కు రాజీనామా సమర్పించారు.

కొత్త మంత్రివరం ఏర్పడే వరకు బాధ్యతలు నిర్వహించ వలసినదిగా గవర్నర్ శ్రీ సంజీవయ్య మంత్రివర్గాన్ని కోరారు.

అయితే ఎన్నికలలో ఓడిపోయిన ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, మరి ముగ్గురు మంత్రులు విడివిడిగా తమ రాజీనామాలను సమర్పించి తమకు వెంటనే బాధ్యతల నుంచి విముక్తి కల్పించవలసినదిగా గవర్నర్‌ను కోరారు.

వారి రాజీనామాలను మార్చి 1వ తేదీనుంచి గవర్నర్ అంగీకరించారు

మద్రాసులో ప్రతిపక్షంగా ద్రవిడ మున్నేట్ర కజగం

మద్రాసు, ఫిబ్రవరి 28

మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ తిరిగి అధికారాన్ని చేపట్టినా ప్రస్తుతం ఉన్న మెజారిటీ కంటే కొద్దిగా కోల్పోయింది.

ఈ ఎన్నికలలో కూడా డి. ఎం. కె. పార్టీ కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతిపక్షంగా వచ్చింది. ఈ పార్టీ అభ్యర్థులు 142మంది లోను 49 మంది గెలుపొందారు. ప్రస్తుత శాసనసభలో 12మంది మాత్రమే డి. ఎం. కె. సభ్యులున్నారు.

[మిగతా 2వ పేజీలో]

తాజావార్తలు

భోపాల్ ఫిబ్రవరి 28

మధ్యప్రదేశ్‌లో అధికారపక్షమైన కాంగ్రెస్ పూర్తి మెజారిటిని సంపాదించుకోవటంలో విఫలమైనది.

అశోక మెహతా ఘోర పరాజయం

లక్నో, ఫిబ్రవరి 28

ఉత్తర ప్రదేశ్‌లోని హావారియా లోకసభ నియోజకవర్గంలో ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతాను కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విశ్వనాథ్‌రాయ్ సుమారు 18 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

స్వతంత్ర, సోషలిస్టు పార్టీల పార్లమెంటు నాయకుల ఓటమి

లక్నో, ఫిబ్రవరి 28

స్వతంత్ర సోషలిస్ట్ పార్టీల నాయకులు శ్రీ యస్. కె. డి పాలివాల్. బ్రజ్‌రాజ్‌సింగ్ నేడు లోకసభ పోటీలో ఓడిపోయారు.

ఆంధ్రలో లోక్‌సభ స్థానాల ఫలితాల సంగ్రహ రూపం

మొత్తం స్థానాలు	49
కాంగ్రెస్	34
కమ్యూనిస్టుపార్టీ	7
స్వతంత్రపార్టీ	1
ఇండిపెండెంట్స్	1

రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ బలంతగ్గుదల

కమ్యూనిస్టుల బలం పెరుగుదల

హైదరాబాదు, ఫిబ్రవరి 28

అసెంబ్లీ లోకసభ నియోజకవర్గాలన్నిటి ఫలితాలు ప్రకటించబడటంలో రాష్ట్రంలో మూడవ సాధారణ ఎన్నికలు పూర్తి అయినవి.

ఫలితాల ప్రకటన అనంతరం ఇప్పుడు వివిధ పార్టీల బలాబలాలు ఈ విధంగా నున్నాయి

అసెంబ్లీ

కాంగ్రెస్ 176, కమ్యూనిస్టు 51, స్వతంత్రపార్టీ 19, సోషలిస్టులు రెండు, ఇండిపెండెంట్లు 51. ఇండిపెండెంట్లలో పరిగణన పొందని రాజకీయ పార్టీలైన ప్రజాపార్టీ, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సభ్యులుకూడా ఉన్నారు

ఫలితాల ప్రకటన అనంతరం శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ముఖ్యులు నొందిరకారణంగా విజయవాడ దక్షిణ నియోజకవర్గంలో ఉపఎన్నిక జరుగవలసినఅవసరం ఏర్పడినది. రామాయంపేటలో ఎన్నికలు వచ్చేనెలలో జరుగుతాయి.

లోకసభ

మొత్తం స్థానాలు	43
కాంగ్రెస్	34
కమ్యూనిస్టు	7
స్వతంత్రపార్టీ	1
ఇండిపెండెంటు	1

అజిత్ ప్రసాద్ జైన్ ఓటమి

ఢిల్లీ ఫిబ్రవరి 28

ముజఫర్‌నగర్ లోకసభ నియోజకవర్గంలో ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ అజిత ప్రసాదు జైన్ ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

ప్రత్యర్థికన్నా శ్రీ జైన్‌కు 50 వేల ఓట్లు తక్కువగా వచ్చినట్టు అధికారికంగా తెలుస్తూంది.

హిందూ మహాసభ అధ్యక్షుని పరాజయం

లక్నో, ఫిబ్రవరి 28

గోరఖ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు మహంత్ దిగ్విజయనాథ్‌ను కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సింహాసనేసింగ్ ఓడించారు.

శ్రీమతి శారదా ముఖర్జీ విజయం

బొంబాయి, ఫిబ్రవరి 28

కీర్తిశేషులైన ఎయిర్ మార్షల్ ముఖర్జీ భార్య శ్రీమతి శారదా ముఖర్జీ (కాంగ్రెసు అభ్యర్థి) నేడు రత్నగిరి నుంచి పార్లమెంటు స్థానానికి ఎన్నికైంది ఈమెపై పోటీ చేసిన సంయుక్త మహారాష్ట్ర సమితి, జనసంఘం పి. యస్. పి అభ్యర్థులు ఓడిపోయారు

జమైకా క్రికెట్ మ్యాచ్

ఒక వికెట్ స్థానికే ఇండియాకు 79పరుగులు

కింగ్‌స్టన్ (జమైకా), ఫిబ్రవరి 28

జమైకా జట్టుతో నేడు ప్రారంభమైన క్రికెట్ పోటీలో భారతజట్టు నేడు ప్రత్యేక సమయానికి ఒక వికెట్ నష్టంతో 79 పరుగులు సాధించింది.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ-1962 సాధారణ ఎన్నికలు

మొత్తం స్థానాలు. 300 పోటీలేకుండా గెలిచిన ఆరు సానాలతోసహా పెల్లడైన ఫలితాలు 294

[ఒక స్థానానికి ఎన్నికలు తర్వాత జరుగుతాయి]

మొత్తం ఓటర్ల సంఖ్య	2,90,11 417
పోలయిన ఓట్లు	1,16,65,642
చెల్లని ఓట్లు	4,66,880

పార్టీ	పోటీచేసిన స్థానాలు	గెలిచిన స్థానాలు	ఓట్లు	శాతం
కాంగ్రెస్	299	176	55,09,865	47.28
కమ్యూనిస్టు	196	51	22,57,746	19.35
స్వతంత్ర	140	19	12,39,324	10.62
జనసంఘం	70	—	1,17,029	1 03
సోషలిస్టు	16	2	72,181	0 71
రిపబ్లికన్	18	—	45,115	0 40
పి ఎస్.పి	6	—	34,738	0.32
ఇండిపెండెంట్స్	193	51	23,89,892	20.42

పోటీలేకుండా గెలిచిన ఆరుస్థానాలతోసహా కాంగ్రెస్ మొత్తం 176 స్థానాలు గెల్చుకొన్నది

ఇండిపెండెంట్లు ఓట్ల సంఖ్యలో ప్రజాపార్టీ, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వంటి పరిగణన పొందని పార్టీ సభ్యులు, ఇతర రాజకీయ పార్టీల మద్దతుకల స్వతంత్రులు మొత్తం 301 మందికి లభించిన ఓట్లు ఉన్నాయి.

లోకసభ ఫలితాలలో కాంగ్రెసుదే పైచేయి

లక్ష ఓట్ల మెజారిటీతో శ్రీ రఘురామయ్య విజయం

హైదరాబాదు, ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్‌లోని 43 లోకసభ స్థానాలలో 34 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్నది.

లోకసభకు తిరిగి ఎన్నికైన కాంగ్రెస్ ప్రముఖులలో శ్రీయుతులు అనంతశయనం అయ్యంగార్, బి గోపాలరెడ్డి, కొత్త రఘురామయ్య, అహమద్ మొహియుద్దీన్, బి. యస్. మూర్తి ఉన్నారు.

రాష్ట్రంలోని లోకసభ స్థానాలన్నిటికీ కాంగ్రెస్‌తన అభ్యర్థులను నిలబెట్టింది

కాంగ్రెస్ అభ్యర్థులలో ఇంకా ఈ క్రింది ప్రముఖులు లోక్‌సభకు ఎన్నికైనారు.

శ్రీ హెచ్. సి. హెడా [కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మాజీ కార్యదర్శి], శ్రీ బాకర్ అలీమీర్జా, డాక్టర్ కె. యల్. రావు, విజయనగరం మహారాజకుమార్ రిజీ, డాక్టర్ మేల్‌కోటె.

కమ్యూనిస్టులు, 20 లోకసభ స్థానాలలో నిలబెట్టారు, ఈ సారి లోక్‌సభలో కమ్యూనిస్టుల సంఖ్యాబలం నాల్గునుంచి ఏడుగురికి పెరిగింది. స్వతంత్రపార్టీ అభ్యర్థి ఒక ఒకరు లోక్‌సభ పోటీలో గెలిచారు.

ఇండిపెండెంట్లలో ఒకా ఒకే అభ్యర్థి గెలిచారు. జనసంఘం. రిపబ్లికన్, పి. యస్. పి. పార్టీకుల ఒక స్థానం కూడా రాలేదు. జనసంఘం అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు ఓటమి, స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా ఓటమి ఈ రెండు పార్టీలకు పెద్ద దెబ్బ.

జనసంఘం అధ్యక్షునికి డిపాజిట్టు కూడా పోయింది, ఇది మరింత విచారకరం. స్వతంత్ర పార్టీ ఎదుర్కొన్న మరొక పెద్దదెబ్బ శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డి ఓటమి.

ఇప్పుడు అవసరంలేదు

నీదవారు. మధ్యతరగతికి చెందినవారు తమ కండ్లను పరీక్ష చేయించుకోడానికి హాస్పిటల్ వద్ద క్యూలలో నిలబడవలసినఅవసరం ఇప్పుడు లేదు. దస్తూర్ అండ్ సన్స్, 87 బి. సరోజినీదేవిరోడ్ తాజ్ మహాల్ హోటల్ ప్రక్కన, సికిందరాబాదు వారినేత్ర వైద్యునిచే దృష్టిని ఉచితంగా పరీక్ష చేయించుకుని స్వస్పత్రులోనే సరియైన కండ్లజోళ్ళను తీసుకోనండి సలహాలిచ్చేవేళలు, ఉ॥ 10 నుంచి 2 గంటలవరకు. 5 గంటలనుంచి రాత్రి 8 వరకు. టెలిఫోన్.72186

పంచాంగం

గురువారం

1—3—1962

శ్రీ ప్లవ సం॥ మాఘబహుళ నవమి ఉదయం 8-41 వరకు. మూల రాత్రి 11-48 వరకు, వర్జ్యం ఉదయం 8-8 మొదలు 9-40 వరకు, పునఃవర్జ్యం రాత్రి 10-14 మొదలు 11-48 వరకు, దశమి తిథి.

వ్యాపారస్థులకు — వెండి బంగారాలు తేజి, వస్త్రాలు నూలు తేజి, నూనె దినుసులు పసుపు కొద్ది మంది, తేజి ధాన్యాలు అవరాలు తేజి.

రైతులకు - ఎరువులు తోలుటకు, దున్నుటకు, సహాయము కోరుటకు మంచిది.

మంచి చెడ్డలు- ప్రయాణాలకు, సంతోష కార్యాలకు. డబ్బుఇచ్చి పుచ్చుకోడాలకు, ఇల్లు మారుటకు, స్థిరాస్తి కొనుటకు, వ్యాపార వృద్ధికి, గవర్నమెంటు పనులకు. పెట్టుబడులకు, సాహస కార్యాలకు మంచిది

అదృష్ట సంఖ్యలు - 9—6—1

ఆంధ్రభూమి

గురువారం మార్చి 1, 1962

అర్థ రహితమైన ఆరోపణలు

నేపాల్‌లో పరిస్థితి నానాటికీ విషమిస్తున్నది. రోజుకొక పోలీసుకేంద్రంపై దాడి జరిగినట్లు వార్తలు వింటున్నాము సాయుధులైన తిరుగుబాటుదారులు ఆకస్మికంగా వచ్చి దాడిజరపటం చేతికందిన ఆయుధాలను, మందుగుండు సామగ్రిని ఎత్తుకొని పారిపోవడం జరుదుతున్నది. అంటే తిరుగుబాటుదారులు ఇంకా భారీ యెత్తున దాడులు జరపటానికి అవసరమైన సామగ్రిని చేకూర్చుకుంటున్నారన్నమాట వారిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమీ చేయలేక పోతున్నది.

కొద్దిరోజులక్రితమే కోయిల్ బాస్ అనే ప్రాంతంలో సాయుధ తిరుగుబాటుదారులకు, పోలీసులకు నాలుగుగంటల పాటు హోరాహోరీ పోరు సాగినదిగా ఆపట్టణంపై మూడువైపులనుంచి దాడిజరిగినది. ఆతర్వాత రెండురోజులకు 20 మంది తిరుగుబాటుదారులు బిరాట్‌గంజ్ సమీపంలో ఒక కస్టమ్స్ కేంద్రాన్ని దోచుకున్నారు

ఈ దాడులన్నీ తిరుగుబాటుదారులు భారత భూభాగంనుంచే జరుపుతున్నారని దొరికిన ధనాన్ని, ఆయుధాలను, అధికార పత్రాలను చేజిక్కించుకొని వారు తిరిగి భారత ప్రాంతంలోకే వెడుతున్నారని నేపాల్ అధికారులు పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలు వినలేక విసుగుపుదుతున్నది వీటిని వల్లిస్తున్న తీరును చూస్తే వాటిని చివరకు నేపాల్ ప్రజలుకూడా నమ్మటం లేదేమోనన్న అనుమానం కలగుతున్నది.

రేడియో లో, పత్రికలలో నేపాల్ అధికారులు ప్రారంభించిన భారత వ్యతిరేక ప్రచారం నానాటికీ వెర్రితలలు వేస్తున్నది. భారత దేశానికి సంబంధించిన వార్తలను, చివరకు ఇండియాలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలను గురించిన సమాచారానికి నేపాల్ రేడియో కాని, పత్రికలు కాని ఏ మాత్రం ప్రచారం ఇవ్వటం లేదు అయితే నేపాలీ ప్రజలలో అధికభాగం విదేశ వార్తలకోసం ఆలిండియా రేడియో, భారత పత్రికలపై ఆధారపడతారు గనుక భట్మండూ పాలకుల ఈ చర్యవల్ల వారికి అట్టేలాభం కలగదు.

నేపాల్ రాజు తన భారత పర్యటననే కాక నేపాల్ లోని పశ్చిమ జిలాల పర్యటనను కూడా వాయిదా వేసుకోవలసి వచ్చినది దీనిని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో తెలియటమేగాక ఈ అల్లర్లన్నిటికి బాధ్యులైనవారు భారత ప్రాంతంనుంచి వస్తున్న తిరుగుబాటు దారులే ననటం ఎంత అర్థరహితమైనదోకూడా స్పష్టమవుతుంది

ఘనాలో సమిష్టి వ్యవసాయ ప్రచారానికి ఉద్యమం

ఆబురీ (ఘనా), ఫిబ్రవరి 28

సమిష్టి వ్యవసాయాన్ని ప్రచారానికి తెచ్చే సంయుక్త ఘనా వ్యవసాయదార్ల సంఘంవారు ఆ కార్యక్రమంలో ఒక భాగంగా దేశంలో తూర్పు భాగమంతటా యిప్పుడేర్పాటవుతున్న పునరావాస గుడారాల్లో మాధ్యమిక పాఠశాలలనుంచి ఉత్తీర్ణులై వెళ్ళనున్న పిల్లలు 10,000 మందిని అక్కడ స్థిరంగా నివసించ తలపెట్టినదిగా కోరాలని ప్రయత్నాలు చేస్తున్నది. యీ సంఘ ప్రాంతీయ కార్యదర్శియిలాఅణపిల్లల్ని అక్కడ ఉంచడంవల్ల శాస్త్రీయ వ్యవసాయాన్ని గూర్చిన విజ్ఞానం అందరికీ తెలుస్తుందనీ, మేలైన మార్కెటింగ్ విధానంకూడా తెలుసుకోగలుగుతారనీ. ఆ విధానాన్ని అందరికీ తెలియజెయ్యగలరని అన్నాడు.

యువకులకు సమిష్టి వ్యవసాయం లాభాలను వివరించడమే ఆ సంస్థ ఆశయమని, అదే ముఖ్యాశయమని అన్నారు.

బీహార్ హరిజనులకు గొట్టపు బావులు

పాట్నా, ఫిబ్రవరి 28

పూర్ణియాజిల్లాలోని హరిజనులకు మంచినీటి సప్లై లేకపోవడంవలన. వర్షాలు లేనందున అనేక బాధలకులోనై బాధలు పడుతున్నారు. ఆ ప్రాంతంలో త్వరలోనే 200 గొట్టపుబావులను ఏర్పాటుచేయనున్నారు. ఒక్కొక్క బావికి సుమారు మూడువందలు ఖర్చు అవుతుందని ప్రభుత్వంవారు 63 00 రూపాయలు మొత్తం వినియోగించవలసివుంటుందన అంచనావేసారు.

తిరుపతిలో పొట్నాజడ్జి

తిరుపతి, ఫిబ్రవరి 28

జాతికి సేవచేయటమే పరమలక్ష్యంగా వుండాలని, చుట్టుప్రక్కల గ్రామాభివృద్ధికి తోడ్పడాలని యిటీవల రోడర్లబ్బులో జరిగిన సమావేశంలో పొట్నాజడ్జి శ్రీ రాజకిశోర్ ప్రసాద్ తెలిపారు.

కార్యదర్శి సి. ఇ. రామసామి అతిథులకు స్వాగతం మిచ్చారు.

ఎం వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు

జడ్జీగారు తిరుమల కొండ ఎక్కి. దేవుడ్ని సందర్శించి, దక్షిణాదినగల పుణ్యక్షేత్రాలను సేవించుటకై మద్రాసు వెళ్లారు. (స.వి)

మొరాకోతో చైనా వ్యాపారం

రాబట్, ఫిబ్రవరి 28

కమ్యూనిస్టుచైనా ప్రతినిధి వర్గం మొరాకో ప్రభుత్వ నాయకుల మధ్య వ్యాపార ఒప్పందానికి సంబంధించి రాయబారం జరుపుతున్నారు యీ వాణిజ్యం ముఖ్యంగా ఫాస్ఫేట్లు, బండ్ల విషయంలో ఉంటుంది.

రాష్ట్ర రైతుల కిరానా వర్తకసంఘ సంతాపం

విజయవాడ, ఫిబ్రవరి 28

"పద్మభూషణ డాక్టర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు గారి అకాల మరణ వార్త విని చాలా విచారించినాము శ్రీ పంతులు గారి మరణమువల్ల ఆంధ్రప్రదేశ్‌కుముఖ్యంగా విజయవాడ పట్టణానికి తీరని నష్టము వాటిల్లినది. జీవితమును ప్రజాసేవకే అంకితము చేసి దేశ స్వాతంత్ర్య సమరార్జనలో ఎనలేని కృషి సల్పిన నిస్వార్థ నిష్కలంక దేశభక్తుడు శ్రీ కాళేశ్వరరావు గారి ఆత్మకు శాంతి కలుగుగాక యని భగవంతుని ప్రార్థించుచున్నాము"

తెలుగుభాషా సమితి సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 28

తెలుగుభాషా సమితి, హైదరాబాదు కార్యాలయము వారు కార్యదర్శి డాక్టరు డి వి సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమయి శ్రీ కాళేశ్వరరావు ఆకస్మిక మరణానికి సంతాపం తెలిపారు.

సుప్రసిద్ధ దేశభక్తుడుగ, స్వాతంత్ర్య యోధుడుగ, పండితుడుగ, రచయితగ, భాషా పోషకుడుగ వివిధ రంగములందు పేరొందుట యే కాక పలు సాహితీ సంస్థలలో సంబంధమును నెలకొల్పుకొని భాషా సేవకై ఎంతయో కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ విధాన సభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారని ప్రశంసించారు

"సమితి కార్యవర్గ సభ్యులుగ ఆయన సమితికి చేసిన అపారమగు సేవ మరువరానిది. వారి కుటుంబమునకు మాగాఢ సంతాపమును తెలియ చేయుచు, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించు గాక, యని భగవంతుని ప్రార్థించుచున్నాము"

జనసంఘ అధ్యక్షుని ఘోరపరాజయం

ధరావతుకూడా గల్లంతు

హైదరాబాదు, ఫిబ్రవరి 28

అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు రాజమండ్రి నియోజక వర్గంలో ఘోర పరాజయం పొందారు.

శ్రీ రామారావుగారికి ధరావతు కూడా దక్కలేదు.

ప్రస్తుత కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ డి.ఎస్. రాజు ఈ నియోజక వర్గంనుంచి తిరిగి ఎన్నికైనారు.

వివరాలు

మొత్తం ఓట్లు	4 50,040
పోలైన ఓట్లు	3,28,655
శ్రీ దాట్ల సత్యనారాయణ రాజు [కాం]	1,75,602
నల్లి రెడ్డి నాయుడు [ఇం]	52,228
అల్లాక చిన వీరభద్రం [ఇం]	49,868
అవసరాల రామారావు [జ]	40,789
చెల్లనినిఓట్లు	10,168

రాష్ట్రంలో జనసంఘానికి ఒక స్థానం కూడా రాకపోవడం ఒక విశేషం. పలువురికి డిపాజిట్లుకూడా గల్లంతైనాయి.

సిక్కింలో అంబర చర్ఖా వాడకం

గాంగ్‌టక్, ఫిబ్రవరి 28

సిక్కిం గ్రామాల్లోని ప్రజలు తమ విరామ కాలాల్లో ఉపయోగకరమైన పనులు చేసే నిమిత్తం అంబర్ చర్ఖాను ప్రవేశ పెడుతున్నారు. యిందు నిమిత్తంగా గాంగ్‌టక్‌లో ఒక కేంద్రం తెరవనున్నారు. యిక్కడ అంబర్ చర్ఖా వాడకంలో కొంతమందికి శిక్షణ యివ్వబడుతుంది. వీళ్ళు మళ్ళీయితర గ్రామస్థులకు ఆ పద్ధతులు నేర్పుతారు. శిక్షణ కాలంలో నెలకు 45 రూపాయలు స్టైఫండ్ యిస్తారు.

పరిశ్రమల్లో పని నేర్చుకునే వారికి శిక్షణ యేర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

పారిశ్రామిక రంగాన్ని పటుతరం చేసే నిమిత్తం పరిశ్రమల్లో పనినేర్చుకునే వారికి శిక్షణ యిచ్చే అనేక సంస్థలను యేర్పాటు చేయడానికి పశ్చిమ జర్మనీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ పద్ధతి పశ్చిమ జర్మనీలో బాగా పనిచేసింది. యీ సంవత్సరం మార్చి నెల నుంచి పారిశ్రామిక సంస్థల్లో పని నేర్చుకునే వాళ్ళకు తప్పని సరిగా శిక్షణ యిస్తామని భారత ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

యీ సందర్భంగా వివరాలను రూపొందించటానికి బోన్ నుంచి ఒక ప్రతినిధుడు వస్తాడు. మూడవ పంచవర్ష ప్రణాళికలో యీ విషయానికి ప్రాధాన్యత యివ్వబడింది. పశ్చిమ జర్మనీలో ఇలాంటి శిక్షణ పద్ధతులెలా ఉన్నాయో పరిశీలించేందుకు భారత ప్రభుత్వ ఉన్నతాధికారి పశ్చిమ జర్మనీలో పర్యటించారు.

జగన్నాథరాజు సస్పెన్షన్

చెరుకువాడ వెంకటరత్నంపై కూడా చర్య

హైదరాబాదు, ఫిబ్రవరి 28

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, ఉండి నియోజక వర్గాలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు శ్రీ సి. జగన్నాథరాజును పార్టీనుంచి సస్పెండ్ చేశారు.

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ చెరుకువాడ వెంకటరత్నంను పిఠాపురం పంచాయతీ సమితి అధ్యక్షునికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించటంలో ప్రధానపాత్ర నిర్వహించినందుకు సస్పెంట్ చేశారు.

నేపాల్ సరిహద్దులలో విధ్వంసక చర్యలు

కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒప్పందం కుదుర్చుకున్నట్టు నేపాల్ పత్రిక ఆరోపణ

భాట్మండు, ఫిబ్రవరి 28

నేపాల్ సరిహద్దులలో విధ్వంసక చర్యలు జరిపే విషయంపై నేపాల్ కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒప్పందం కుదుర్చుకున్నట్టు నేపాల్ వార్తా సంస్థ గతరాత్రి ప్రకటించింది.

నేపాల్ లో నిషేదింపబడిన ఈ రెండు పార్టీలు ఇండియాలో ఒప్పందం కుదుర్చుకున్నాయని, ఇందుకై కమ్యూనిస్టు పార్టీకి ఆయుధాలను సరఫరా చేయడానికి నేపాల్ కాంగ్రెస్ హామీనిచ్చిందని "నేపాల్ సమాచార్" అనే దిన పత్రిక ప్రకటించింది.

గిరిరాజ కళాశాల హిందీ సాహిత్య సమ్మేళనం

(ఆంధ్రభూమి విలేకరి)

నజామాబాదు, ఫిబ్రవరి 28

గిరిరాజ ప్రభుత్వ కళాశాల సాహిత్య సంఘం అధ్వర్యాన జరిగిన తెలుగు, హిందీ సాహిత్య సమ్మేళనానికి శ్రీ మురళీధరరావు కాండ్లికర్ అధ్యక్షత వహించారు. ప్రారంభకులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయల హిందీ శాఖాధ్యక్షులు శ్రీ డా. రమణిరంజన్ పాండే వచ్చారు.

శ్రీ పాండే, గోస్వామి తులసీదాసు, యితర ఋషుల వలె సామాన్య మానవుణ్ణి ఒక మహావ్యక్తిగా తయారు చేయుటకు ప్రయత్నించి నట్లుగా చెప్పారు.

శ్రీ కాండ్లికర్ తమ అధ్యక్షోపన్యాసంలో తులసీదాసు రామాయణము అన్నా రామ చరిత్ర హిందీ సాహిత్యానికి మణిపూసలాంటివని చెప్పారు.

సమావేశ ప్రారంభమంలో శ్రీ పాండేను, కాండ్లికర్‌ను విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి పరిచయం చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సూర్యనారాయణ మూర్తి దేశంలోని దక్షిణాధివారిని ఉత్తరాదివారిని ఒకటిగా చేయటకు హిందీ భాషావశ్యకతను గూర్చి మాట్లాడారు

విద్యార్థి యూనియన్ కార్యాదర్శి శ్రీ హాబీబ్ వందన సమర్పణ గావించారు.

20 వ తేదీన జరిగిన సాహిత్య సమావేశమునకు భారత సేవక్ సమాజ్ కన్వినీరు శ్రీ అబ్బారావు అధ్యక్షత వహించారు ఉపన్యాసకులుగా ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రధాన తెలుగు వుపన్యాసకులు శ్రీ ఖండవల్లి లక్ష్మీ రంజనం వచ్చారు.

శ్రీ లక్ష్మీరంజనం మధ్య యుగానికి చెందిన శ్రీనాథుని జీవితాన్ని అంశంగా తీసికొని, అతడు గొప్ప పండితుడు, కవి, దేశభక్తుడు, భక్తుడు అని చెప్పారు.

శ్రీరావు అధ్యక్షోపన్యాస మిస్తూ విద్యార్థులు సాహిత్యాభిరుచిని పెంపొందించుకోవాలని చెప్పారు.

మతశక్తులనుఓడించిన వోటర్లకు కృతజ్ఞతలు

—:(O):—

పలువురు కాంగ్రెస్ ప్రముఖులు సంయుక్త ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 28

జంట నగరాలనుండి రాష్ట్ర శాసన సభకు పార్లమెంటుకు తిరిగి కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకొన్నందుకు కేంద్ర విమానయాన ఉపమంత్రి అహమ్మద్ మొహియుద్దీన్, డాక్టర్ జి. యస్. మేల్కోటే, శ్రీయుతులు అక్బర్ అలీ ఖాన్, మీర్ అహమ్మద్ అలీఖాన్, గోపాల్ రావ్ ఎక్బోటే వాసుదేవ నాయక్, కొత్తూరు సీతయ్యగుప్త వి. వి. గురుమూర్తి, కె. యస్. నారాయణ, టి. అంజయ్య, మౌలానా అబూయూసల్, విశ్వనాథ్ రావ్ విద్యాలంకార్, పండిట్ నరేంద్రజీ, యల్లం సత్యనారాయణ, వి. రామదేవ్, యమ్. హాషిమ్, యమ్. ఏ. రషీద్, శ్రీమతి రోజామిశ్రా ప్రభృతులు ఒక సంయుక్త ప్రకటనలో ప్రజలకు కృతజ్ఞతలను తెలియ జేశారు

వివిధ మతాలకు సాంస్కృతులకు కూడిలి, చరిత్రాత్మకనగరమైన హైదరాబాదు ప్రజలు మతాతీ మానులకు అతీతులన్న, నిదర్శనానికి ఇత్తే హాదుల్ ముస్లిమీన్ సంస్థకు ఘోరపరాజయమేనని ఈ విషయంలో నెహ్రూ ఉద్బోధలను గౌరవించి వాటిని పాటించటం చాలా గర్వించతగ్గ విషయమని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ మహానగర ప్రజలు తమ అవసరాలను ఇబ్బందులను మాత్రమే దృష్టి యందుంచుకొని మత రహిత వాతావరణాన్ని ఇంకా బలపరుస్తారన్న విశ్వాసాన్ని వారు ప్రకటించారు

పెత్తందారీ విధానం పోయి, జాగిర్దారీలు, జమీందారులు రద్దవటం వలన వారి ఆధ్వర్యంలో పనిచేసిన ఉద్యోగులకు వారిపై ఆధార పడిన వారికి ఆర్థికంగా కొన్ని యిబ్బందులు ఏర్పడటం సహజమనీ, ఎన్నికైన అభ్యర్థులు ఈ ఆర్థిక ఇబ్బందులను తొలిగించటానికి మార్గాలను ఆలోచిస్తారనీ, కాంగ్రెసు సంస్థలో మహమ్మదీయులను అధిక సంఖ్యలో చేర్చుకొని మతరహితరాజ్య పునాదులను గట్టిపరచటానికి ఎక్కువ కృషి జరుగుతుందని వారు పేర్కొన్నారు.

కలకత్తా ఫిబ్రవరి 28

బాగా అభివృద్ధి చెందని ఆసియా దేశాలలో చేంబర్ ఆఫ్ కామర్స్ పరిశ్రమలాధి కారులకు శిక్షణ సౌకర్యాలను కలుగ జేసేందుకు" ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ" సంస్థ ఒక కార్యక్రమాన్ని తయారు చేస్తున్నది.

విద్యుచ్ఛక్తి సహాయంతో (విద్యుత్ సంగీతం కూరు)

పారిస్, ఫిబ్రవరి 28

విద్యుచ్ఛక్తి సహాయంతో పనిచేసే మెదళ్లు త్వరలోనే సంగీతం సమకూర్చగలుగుతాయనే వార్తమీద ఫ్రెంచి, ఇటాలియన్ కళాకారులమధ్య తీవ్రమైన చర్చజరిగింది.

యంత్రంద్వారా సంగీతంసృష్టింపబడెవచ్చునీ, యిది సృష్టికర్త విషయాల్ని సృష్టంగా తెలపదనీ ఈ విధమైన సృష్టే నిజయమైన కళఅనీ అందుకే చాలామంది ప్రాచీన సంగీత పరికరాలను మానేసి, విద్యుత్ పరికరాలలో సంగీతం సృష్టి చేసేవాళ్లు కూడా వీకీభవిస్తున్నారని ఒక పార్టీవారంటారు అందుకు నిదర్శనంగా-యీ యంత్రాలలో ఎక్కువ సంగతులను జరిపించకుండా, తన సొంత మాటల్తో స్తోత్రవిషయాలను కనుక్కునే టట్టుకూడా చేస్తున్నారు. దరువు, అయనుగూర్చి యీ యంత్రానికి సలహాయిస్తారు. అంటే అదే బీజగణితంద్వారా సామాన్యగణితంద్వారా కూడికలు తీసివేతలు వెంచడం, భాగారం యివన్నీ చేసి సంగీతసృష్టిచేస్తుంది. ప్రథమంగా "ఒక వేసంగికళ" అనేదాన్ని యంత్రంద్వారా సృష్టిచేస్తారు. 9 సంగీత ఛాయాలను యంత్రంలోకి పంపించారు. వదోఛాయను అదే కనుక్కుంది మామూలుగా ఒక వ్యక్తిచేసేసృష్టి ఎక్కువకాలం పడితే యిది కొద్దికాలంలోనే చెయ్యగలుగుతుందని జెర్నేడ్, బ్లాంచర్డ్‌అను యిద్దరు అమెరికన్‌లు పై ఎలక్ట్రానిక్ బ్రెయిన్‌ను కనిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

టర్కీ మాజీమంత్రులపట్ల ప్రభుత్వ తీవ్రవైఖరి

లండన్, ఫిబ్రవరి 28

టర్కీ మాజీమంత్రులపై మోపబడిన ఆరోపణలపై అంకారాలో తిరిగి విచారణ ప్రారంభమవుతుంది.

ఉరితీసిన మాజీప్రధాని మెండెరెస్ అనుయాయులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న సైనికాధికారుల విమర్శనల ననుసరించి ప్రభుత్వం ఈ నిశ్చయం గైకొన్నది.

ఈ విమర్శకులను గతవారం జరిగిన తిరుగుబాటు సందర్భంలో ప్రభుత్వం వీరిని కనిపెట్టింది, కాని ప్రభుత్వంవారిని శిక్షించకపోగా వారిలోనిభీడమై ఉన్న భావాన్ని గుర్తించి మాజీమంత్రులపై పునః విచారణలు జరపాలని నిశ్చయించింది.

మాజీ వ్యవసాయ శాఖామంత్రిపైన అటవీశాఖ అసిస్టెంటు డైరెక్టరుపైన నేడు విచారణలు ప్రారంభమయ్యాయి. వచ్చే శుక్రవారం మరికొందరు మంత్రుల అధికారాలు 12 మందిపై విచారణ ప్రారంభం కానున్నది.

విదేశీ విద్యార్థులకు బొంబాయిలో హాస్టల్

బొంబాయి, ఫిబ్రవరి 28

15 లక్షల రూపాయలతో ఇక్కడ విదేశీ విద్యార్థులకు హాస్టలు నిర్మించబోతున్నారు.

దీనిని తెలంగ్ మెమోరియల్ హాస్టలు ప్రాంతములోని చర్చి గేటుకు ఎదురుగా నిర్మిస్తారు.

కేంద్రప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వం, బొంబాయి విశ్వవిద్యాలయం ఇండియా సాంస్కృతిక సంఘం సహకరించిన సమిష్టిగా నిర్మించే ఈ భవనము 1964 జూన్‌కి పూర్తవుతుంది.

మొత్తం ఖర్చులో సగం కేంద్ర ప్రభుత్వం, మిగతా సగం యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ భరిస్తారి.

దీనిని ఆరు అంతస్తులతో 160 మంది విద్యార్థులుండుటకు వీలుగా అన్ని సౌకర్యములతో నిర్మిస్తారు

అమెరికాలో నానక్ బోధనల ప్రచారం

మిన్నియాపోలిస్ (యు. యస్. ఎ) ఫిబ్రవరి 28

అమెరికాలో గురునానక్ బోధనలను తెలియజేయటానికి కొంతమంది శిక్షువిద్యార్థులు యిక్కడొక శిక్షువిద్యాకేంద్రాన్ని స్థాపించారు.

మిన్నిపాలా విశ్వవిద్యాలయంలో ఈశాన్య ఆసియా విద్యనిర్వాహకుడు ప్రొఫెసర్ బర్క్స్ అదే విద్యాలయానికి చెందిన డాక్టర్ హెన్రీ అలెన్ శిక్షువిద్యార్థులకు తోడ్పడ్డారు.

డా॥ అలెన్ మాట్లాడుతూయిలాంటి కేంద్రాలవల్ల మతాల మధ్య నున్న దురాభిప్రాయాలు తొలగి మంచి అవగాహన యేర్పడుతుందన్నారు.

మరికొన్ని లోక్‌సభ ఫలితాలు

శ్రీ యమ్. తిరుమలరావు విజయం

ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు శ్రీ మొసలికంటి తిరుమలరావు (కాం) కాకినాడ నియోజకవర్గంనుంచి తిరిగి ఎన్నికయ్యారు.

మొత్తం వోట్లు	4,46,295
పోలయినవి	8,24,570
చెల్లనివి	8,280
శ్రీ ఎమ్. తిరుమలరావు(కాం)	14,3575
శ్రీ సి. బి. రామారావు (కమ్యూ)	1,24 892
శ్రీ వై. శేషగిరిరావు (స్వ పా)	47841

నెల్లూరు

నెల్లూరు నిమ్నజాతుల నియోజకవర్గం నుండి లోకసభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. అంజనప్ప గెలుపొందారు

మొత్తం ఓట్లు	4,79,787
పోలైన ఓట్లు	3,44 137
బి. అంజనప్ప (కాం)	1,65,206
ఎం. రామకృష్ణయ్య (స్వ)	93,301
ఇ. వి. చిన్నయ్య (కి)	55,817
జి. నిరీక్షణరావు (ఇం)	21 765
చెల్లని ఓట్లు	8048

నర్సీపట్నం

నర్సీపట్నం లోక్ సభా స్థానంనుంచి శ్రీ యమ్. మచ్చరాజు (కాం) గెలుపొందారు.

మొత్తం ఓట్లు:	4 07,242
పోలయిన ఓట్లు:	1,01536
చెల్లని ఓట్లు	8,550
శ్రీ యమ్. మచ్చరాజు [కా]	73,518
శ్రీ కె. బాపన్న దొర [స్వ]	72,171
శ్రీ పి. బాలరాజు [క]	47,297

ఖమ్మం

ఖమ్మం నియోజక వర్గం నుండి లోక సభకు కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ గెలుపొందారు.

మొత్తం ఓట్లు	4,50,611
పోలైన ఓట్లు	3,40,108
శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాం)	1,68,806
టి. బి. విఠల్ రావు (క)	1,61,746
జి. వెంకటేశ్వర్లు (ఇం)	13,529
చెల్లని ఓట్లు	1,022

అనంతపూర్ నుంచి కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

అనంతపూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్ గెలువాంచారు ఆయన ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడు గూడాను. ఆయనతో కమ్యూనిస్టు, ఇండిపెండెంట్, స్వతంత్రపార్టీ అభ్యర్థులు పోటీ చేశారు.

వివరాలు.

మొత్తం ఓట్లు:	467555
పోలయినవి:	30110
శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్ (కాం)	120828
శ్రీ సదాశివన్ (కమ్యూ)	95951
శ్రీ అళ్వర్ధప్ప (స్వ.పా.)	51130
శ్రీ వి. లక్ష్మయ్య	22494
చెల్లని ఓట్లు	106966

పార్వతీపురం

పార్వతీపురం లోకసభస్థానంనుంచి కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ బి. సత్యనారాయణ గెలుపొందారు.

మొత్తం ఓట్లు.	4 20,807
పోలయిన ఓట్లు.	2,36,178
చెల్లని ఓట్లు	12 800
శ్రీ బి. సత్యనారాయణ (కాం)	1,31,625
శ్రీ వి. నరసింహారావు [స.సా]	92 253

మెదక్

మెదక్ లోక్‌సభా స్థానంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. హనుమంతరావు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	4,14,479
పోలయి ఓట్లు	: 2,02,286
చెల్లని ఓట్లు	: 7,416
శ్రీ పి. హనుమంతరావు (కాం)	88,098
శ్రీ యన్. జదన్నాధరెడ్డి (ఇం)	68,966
శ్రీ యల్. నరహరి గౌడ్ (స్వ పా)	37,806

ఓపురు పల్లి లోక్‌సభ

కాంగ్రెస్ అభ్యర్థి ఆర్. వి. గోపాలకృష్ణ రంగారావు లోక్‌సభకు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	410151
పోలయినవి	270080
చెల్లనివి	9974
శ్రీ ఆర్. వి. గోపాలకృష్ణ రంగారావు (కాం)	110851
శ్రీ కర్రి నారాయణరావు (స్వ.పా)	14440

మహబూబాబాదు

మహబూబాబాద్ లోకసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఇ. మధుసూదనరావు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	426805
పోలయినవి	288681
చెల్లనివి	10712
శ్రీ ఇ మధుసూదనరావు (కా)	126100
శ్రీ టి. సత్యనారాయణరావు [క]	112524
శ్రీ కె నరసింహారెడ్డి (స్వ)	89845

ఆదోని

ఆదోని లోక్‌సభ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. వెంకటసుబ్బయ్య మద్రాసు మాజీ మంత్రి శ్రీ నాయకంటి శంకరరెడ్డి (స్వతంత్రపార్టీ) పై గెలుపొందారు

మొత్తం ఓట్లు	419074
పోలయినవి	252379
చెల్లనివి	12875
శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కా)	136513
శ్రీ ఎన్. శంకరరెడ్డి (స్వ.పా)	103491

అసెంబ్లీ నియోజకవర్గం

కల్లకుర్తి

కల్లకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వెంకటరెడ్డి గెలుపొందారు.

మొత్తం వోటర్ల సంఖ్య	55434
పోలైన వోట్లు	33419
శ్రీ వెంకటరెడ్డి (ఇం)	11284
శ్రీమతి శాంతాబాయి కాల్వెల్కర్ (కాం) (ప్రస్తుత శాసన సభ్యురాలు)	10468
శ్రీ మన్నవ్ రెడ్డి (క)	10198

తాళ్లరేవు

తాళ్లరేవు నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గంటి కామయ్య గెలుపొందారు.

మొత్తం ఓట్లు	70,235
పోలైన ఓట్లు	28,724
గంటి కామయ్య (కాం)	12,946
పాకా వెంకట్రావు (క)	9,795
రాము రామమూర్తి (స్వ)	1790
నేరేడుమల్లి వీరభద్రరావు (కి)	1248
రెడ్డి వెంకట్రావు (ఇ)	1022
మద్దాల సూర్యారావు (ఇ)	679
చెల్లని ఓట్లు	1249

అస్సాం శాసనసభ ఫలితాలు

ప్రకటించబడిన 180 స్థానాల్లో 112 కాంగ్రెస్ కైవసం

కలకత్తా, ఫిబ్రవరి 28

పశ్చిమ బెంగాల్ శాసనసభకు ఇప్పటి వరకు ఫలితాలు ప్రకటించబడిన 180 స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి 112 స్థానాలు లభించాయి.

పూర్తి మెజారిటీసంపాదించుటకుకాంగ్రెసుఇంకో 15 స్థానాలు తక్కువపడున్నవి అయితే మొత్తం 252 స్థానాలలోఇంకా 59 స్థానాలకు ఫలితాలు ప్రకటించ బడవలసియున్నది.

ఇప్పటివరకు ప్రకటన జరిగినంతవరకు ప్రధాన ప్రతిపక్షంగా రూపొందుతున్న కమ్యూనిస్టుపార్టి 32 స్థానాలను సంపాదించింది. ఫార్వర్డ్ బ్లాక్ 9 ఆర్. యస్. పి. 6 ప్రజాసోషలిస్టు పార్టీ 5, యల్. యస్. యస్. 4, గోర్ఖాలీగ్ 2, తిరుగుబాటు కాంగ్రెస్ వారులో కలుపుకొని స

శ్రీ వావిలాల మనవిజయం

మరికొన్ని అసెంబ్లీ ఫలితాలు

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మేడూరు నాగేశ్వరరావుపై సుమారు 5 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

వివరాలు

మొత్తం ఓట్లు	73187
పోలయినవి	40981
శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం)	28611
శ్రీ మేడూరు నాగేశ్వరరావు (కాం)	18926
శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (జ)	1705
చెల్లని ఓట్లు	1749

పేరూరులో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

పేరూరు నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడైన శ్రీ శీర్ల బ్రహ్మయ్యతోసహా నలుగురిని ఓడించి అసెంబ్లీకి ఎన్నికైనారు

వోట్లవివరాలు

మొత్తంవోటర్లు	72,011
పోలయిన వోట్లు	56,192
శ్రీ ఎ సర్వేశ్వరరావు(కమ్యూ)	26.285
శ్రీ శీర్ల బ్రహ్మయ్య (కాం)	25,245
శ్రీ కె సూర్యనారాయణ (స్వ)	1,780
శ్రీ వై వెంటశేశ్వరరావు (జన)	1,279
శ్రీ పి సుబ్బారావు (ఇం)	557
చెల్లని వోట్లు	1096

నరసాపురంలో కాంగ్రెస్ విజయం

పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం నియోజక వర్గంనుంచి కాంగ్రెస్అభ్యర్థి శ్రీ పరకాల శేషావతారం అసెంబ్లీకి ఎన్నికైనారు.

ఓట్ల వివరాలు

మొత్తం వోటర్లు	71.318
పోలయిన వోట్లు	49,920
శ్రీ పరకాల శేషావతారం (కాం)	24,104
శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజు (కమ్యూ)	20,818
శ్రీ పోలిశెట్టి వెంకటసుబ్బారావు (స్వ.పా)	3,722
శ్రీ విప్పర్తి రామస్వామి(కిసాన్)	1,466
శ్రీ వేదాంతం వెంకట సుబ్బారావు (ఇ)	815
చెల్లనివోట్లు	1029

బాన్సువాడ

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శ్రీనివాస రెడ్డి గెలుపొందారు.

మొత్తం వోట్లు	65889
పోలయినవి	39318
చెల్లనివి	1778
శ్రీ శ్రీనివాసరెడ్డి (కాం)	21418
శ్రీ నార్ల రాజయ్య (ఇం)	18395

హైదరాబాదు తూర్పు

కాంగ్రెసు అభ్యర్థిని శ్రీ మతి సుమిత్రాదేవి గెలుపొందారు.

మొత్తంవోటర్లు	53888
పోలయినవి	28146
చెల్లనివి	1212
శ్రీమతి సుమిత్రాదేవి (కాం)	14662
శ్రీమతి రామచందర్ (కిసాన్)	2907
శ్రీ సాజ్జలింగా (స్వ. పా)	1891
శ్రీమతి లక్ష్మీబాయి (పి.ఎస్.పి)	2091
శ్రీ మైసయ్య (సోష)	1595

అమ్మన బ్రోలు

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యస్. సింగయ్య అమ్మనబ్రోలు నియోజక వర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

వోట్ల వివరాలు

మొత్తం వోటర్లు	64,442
పోలయిన వోట్లు	49.158
శ్రీ యస్. సింగయ్య (కమ్యూ)	23,502
శ్రీ యం. పున్నయ్య ఛౌదరి (కాం)	20,060
శ్రీ అర్. అంకమ్మ (స్వ.పా)	5,591

పిఠాపురంలో కాంగ్రెసు విజయం

పిఠాపురం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరావు భావన్న అసెంబ్లీకి ఎన్నికైనారు.

ప్రస్తుత శాసనసభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బి. తమ్మిరాజును, మరో నలుగురిని కాంగ్రెస్ అభ్యర్థి ఓడించారు.

వోట్ల వివరాలు

మొత్తం వోటర్లు :	67,419
పోలయివోట్లు :	55,388
శ్రీ రావు భావన్న (కాం)	30,010
శ్రీ బి. తమ్మిరాజు (ఇం)	22,414
శ్రీ యం సత్యం (ఇం)	1,152
శ్రీ యస్ కొట్లయ్య (ఇం)	893
శ్రీ సి రామదాసు (ఇం)	615
శ్రీ పి సుబ్బారావు (ఇం)	304

హుజూర్ నగర్‌లో కాంగ్రెస్ విజయం

హుజూర్ నగర్ నియోజక వర్గంలో ప్రస్తుతం శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడైన శ్రీ నరసయ్యను, మరొక ఇండిపెండెంటును ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎ. వాసుదేవరావు అసెంబ్లీకి ఎన్నికైనారు.

వోట్ల వివరాలు

మొత్తంవోటర్లు	62,821
పోలయిన వోట్లు	50.831
శ్రీ ఎ. వాసుదేవరావు (కాం)	25,394
శ్రీ డి. నరసయ్య (కమ్యూ)	22,587
శ్రీ కొమరయ్య (ఇం)	1768
చెల్లని వోట్లు	1,187

బుగ్గారం

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎ. నారాయణరెడ్డి గెలుపొందారు.

మొత్తం ఓట్లు	73263
పోలయినవి	48746
చెల్లనివి	2446
శ్రీ ఎ. నారాయణరెడ్డి (ఇం)	20807
శ్రీ మొహన్ రెడ్డి (కాం)	20493

సిద్దిపేట

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ సోమేశ్వరరావు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	61240
పోలనవి	36776
చెల్లనివి	1629
శ్రీ సోమేశ్వరరావు (ఇం)	18920
శ్రీ పి. వి. రాజేశ్వరరావు (కాం)	16827

హనన్‌పర్తి

స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ సి. వాసుదేవరెడ్డి గెలుపొందారు.

మొత్తం ఓట్లు	58644
పోలయినవి	13565
చెల్లనివి	1867
శ్రీ వాసుదేవరెడ్డి (స్వ.పా)	15071
శ్రీమతి కనకరత్నమ్మ (కాం)	9444
శ్రీ జి. వెంకట్రామములు (క)	6050

ఇందుర్తి

ఇందుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. లక్ష్మీకాంతరావు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	55,102
పోలైన ఓట్లు	39,960
వి. లక్ష్మీకాంతరావు [కాం]	27,610
సి. హెచ్. వెంకటరామారావు [క].	9046
జి. మల్లేశం [ఇం]	1763
చెల్లని ఓట్లు	1541

నరసీపట్నం

నరసీపట్నం నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థి శ్రీ రౌతుల లచ్చపాత్రుడు గెలుపొందారు,

మొత్తం ఓట్లు	56.041
పోలైన ఓట్లు	42,359
రౌతుల లచ్చపాత్రుడు [స్వ]	22,831
రాజాసాగి సూర్యనారాయణరాజు [కాం]	17 933
చెల్లని ఓట్లు	1590

దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎల్మినేటి పెద్దయ్య గెలుపొందారు.

మొత్తం ఓట్లు	61,892
పోలైన ఓట్లు	34,284
ఎల్మినేటి పెద్దయ్య [క]	17,425
ఎం. లక్ష్మయ్య [కాం]	12,494
సురిగి రామయ్య [సో]	1569
కే. శంకరయ్య [జ]	545
బద్దె లింగయ్య [రి]	346
నాగిల్ల పుల్లయ్య [స్వ]	319
చెల్లని ఓట్లు	1666

బొమ్మలి

కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ టి. లక్ష్మీనాయుడు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	66.317
పోలయిన ఓట్లు	42251
తెంటు లక్ష్మీనాయుడు (కాం)	27,978
ఆరి గంగయ్య (వ్రి)	7998
మత్సా సత్యనారాయణ (ఇ)	628
చెల్లని ఓట్లు	1759

అసిఫాబాద్

కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ భీమారావు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	56669
పోలయినవి	31992
చెల్లనివి	1855
శ్రీ భీమారావు (కాం)	18176
శ్రీ ఎ. యశ్వంతరావు [కమ్యూ]	7391

నర్సాపేట్

నర్సాపేట్ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ నం దాసులు శ్రీనివాసరెడ్డి గెలుపొందారు.

మొత్తం ఓట్లు	66.598
పోలయిన ఓట్లు	52.153
నంద్యాల శ్రీనివాసరెడ్డి [క]	27.422
కంచర్ల రామకృష్ణారెడ్డి [కాం]	22,748
చెల్లని ఓట్లు	1986



బ్రిటన్‌లోని ఆధునిక మార్షలింగ్ యార్డులలో పై చిత్రంలో చూపబడినట్టు కంట్రోలు టవర్‌లో కూర్చొని బటన్లు నొక్కటం ద్వారా వివిధ రైళ్ళలో పెట్టెలను వ్యాగన్లను విడదీసి, కూర్చి కొత్త రైళ్లను ఏర్పరచవచ్చు

జాన్ గ్లెన్ వ్యోమనౌకలో ప్రాణ రక్షణ ఏర్పాట్లు

లాంగ్లీ ఫీల్డు (వర్జీనియా): అంతరిక్షంలో భూగోళం చుట్టు ప్రదక్షిణలు చేసివచ్చిన తొలి అమెరికన్ వ్యోమగామి ప్రయాణానికి ఉపయోగించిన వ్యోమ నౌకలోని ఒక ముఖ్యభాగం, అందలో 16 అడుగుల పొడవు గల ఎస్కేప్ రాకెట్ టవర్. రాకెట్‌ని ప్రేల్చె సమయంలో వ్యోమగామికి రక్షణగా ఇది ఉపయోగ పడుతుంది. అయితె ఈ తప్పించుకొనే సాధనను ఉపయోగించవలసిన అవసరం ఎప్పుడూ రాదనే అందరూ ఆశిస్తుంటారు.

యాత్ర జయప్రదంగా జరగటానికే కాదు న్యాయ నౌక సారథి ప్రాణానికి ఎటువంటి అపాయమూ జరగకుండ ఉండటానికి మానవ సాధ్యమైన ఏర్పాట్లు అన్నీ చేశారు. ఆ ఏర్పాట్లలో ఈ స్కేప్ రాకెట్ టవర్ ఒక ముఖ్య సాధనం. అంటే, ఏదయినా అపాయకర పరిస్థితి ఏర్పడితే దీనిగుండా తప్పించుకొని బయటపడవచ్చును.

రాకెట్టును ప్రేల్చటానికి ముందు చాలసేపు జరిగే ఇంట్లు లెక్క సమయంలోను, ప్రయోగ సమయంలోను మొదటి రెండున్నర నిముషాల యాత్ర కాలంలోను వ్యోమ యాత్రికుని స్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించాలి.

అతని వీపుకు ఒక బెల్టు కట్టి దానిని సీటుకు బిగించారు. తంత మూసివేసి తాళం పెట్టారు. నౌక వెనుక భాగాన బ్రహ్మాండమైన రాకెట్ ఉన్నది.

భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేసే నౌక ప్రయోగానికి మూడు ఇంజన్ల అట్లాస్ రాకెట్‌ని ఉపయోగించారు. మరి రెండు ఇంజన్లు కూడా అట్లాస్ రాకెట్‌కి ఉన్నవి. ఈ అట్లాస్ రాకెట్ ఇంజన్లు అన్నిటినీ నింపటానికి 100 టన్నుల కిరసన్,లిక్విడ్ ప్రాణవాయువు కావాలి.

ఈ సమయంలో ఈ ఇంధన తైలం అంటుకొని మండిపోయే ప్రమాదం ఎర్పడినప్పుడే తప్పించుకొనే ఏర్పాటు అవసరం వస్తుంది. మరే రకమైన పొరపాట్లు కనపడినా ప్రయోగం కొంచం ఆలస్యం కావటంకంటే మరేమీ ప్రమాదం ఉండదు.

ఈ ఇంధనతైలాలకు తెలికగా ఆవిరై పోయేగుణంఉన్నది. కాబట్టిబ్లాక్ చాసులలో ఉండే ఇంజనీర్లు ఎల్లప్పుడూ ఇది కనిపెట్టి చూస్తుంటారు.

భూమిమీదనుంచి బయలుదేరిన తరువాత పూర్తిగా ఆటోమేటిక్‌గా పని చేసే, ప్రమాదాలను పసికట్టె ఏర్పాటు ఉంటుంది. దీనిని "ఎబార్ట్ సెన్సింగ్" అంటారు. ఏదైనా ప్రమాదం జరగబోయే ఎత్తుఉంటే ఇది ముందుగానే తెలిపిఉండగలిగేది. ఇంధనం ప్రేలుళ్ల మాత్రమేగాక, అనుకొన్న అంచనాలనుప్పసమర్థం, నౌకస్థితి, అతిగా మలుపులు: రాకెట్ వేగశీఘ్రత, విద్యుత్ పైఫల్యం వంటి ఏ పొరపాటు జరిగినా ఇది కనిపెడుతుంది.

ఎస్కేప్ రాకెట్ స్థానాన్ని ఉపయోగించవలసి వచ్చినప్పుడు వీటికలో ఈ క్రింది విసలు పనిచేస్తవి.

1. నౌకను రాకెట్‌తో బందించి ఉంటె కొక్కెం విడిపోతుంది. నౌకకు కట్టిఉంటే రెట్రోరాకెట్ (నౌకను తిరిగి భూమికి తెప్పే రాకెట్) ప్రేలుతుంది.

2. మనలందరంతో పనిచేసే ఎస్కేప్ రాకెట్ ప్రేలుతుంది. ఇది సురక్షితంగా నౌకను ప్రయోగరాకెట్‌నుంచి వేరు చేయగల్గుతుంది.

ప్రమాదం కనపడితే ఇవన్ని రెప్పపాటులో జరిగిపోతాయి.

ప్రయోగానికి ముందు, ఈ ఎస్కేప్ రాకెట్ అవసరమైతే నౌకను ప్రయోగ తిన్నెనుంచి 2000 అడుగులపైకి తీసుకు వెళ్ళగలదు.

3. వ్యోమనౌక ప్రయోగ రాకెట్ నుంచి వేరుపడి పోయినప్పుడు గుద్దుకోకుండా మెత్తగా ఉపయోగపడే సంచిని ఉబ్బిస్తుంది. (ఇది నేలమీద దిగెటప్పుడు అవసరం నీటిమీద దిగెటప్పుడు కూడా గాలివల్ల సముద్రం అల్లకల్లోలంగా ఉంటే అవసరమవుతుంది.

మూమూలుగా జరిగిన ప్రయాణంలో ఎస్కేప్-టవర్ అవసరం లేదనుకోగానే దానిని త్రోసివేయటం జరుగుతుంది. అలాన్ షెపర్డ్, వర్జిల్ గ్రిసమెల నౌకలలో ఈ పని జరిగింది. భవిష్యత్తు వ్యోమయానాలలో కూడా ఇంతే జరుగుతుందని ఇంజనీర్లు ఆశిస్తున్నారు. అయితే ఎందుకైనా మంచిదని ఈ ఏర్పాటు చేస్తారు.

స్టేట్ బ్యాంకులాభాల పెరుగుదల

వాటాదార్ల ఏడవ వార్షిక సమావేశంలో ఛైర్మన్ భట్టాచార్య ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 28

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లాభాలు 1960 సంవత్సరంలో 2,18 కోట్లు ఉండగా 1961 సంవత్సరంలో 2,71 కోట్లకు పెరిగిందని ఛైర్మన్ శ్రీ భట్టాచార్య వెల్లడించారు.

వాటాదార్ల ఏడవ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ లాభాలు పెరుగుట వలన మూలనిధులు గత సంవత్సరం 25 లక్షలు ఉండగా ఈ సంవత్సరం 75 లక్షలకు పెంచబడినదని, తత్ఫలితంగా డివిడెండ్ కూడా పంచబడిందని శ్రీభట్టాచార్య పేర్కొన్నారు.

వ్యాపార బ్యాంకులకు మూలనిధి ఎక్కువగా ఉండటం సాంప్రదాయమని రిజర్వుబ్యాంకు చేసిన సూచనలు అమలు పరుచుటకు మూలనిధిని పెంచటం అవసరమనికూడా శ్రీభట్టాచార్య వివరించారు.

1960 సంవత్సరంలో పలెనే 1961 సంవత్సరంలోకూడా వ్యాపారం అభివృద్ధి చెందిందనీ, సగటున అడ్వాన్స్‌లు దాదాపు 50 కోటు వరకు పెరిగాయని శ్రీ భట్టాచార్య అన్నారు.

1960 సంవత్సరంలో అడ్వాన్సులో 215,67 కోట్లు ఉండగా ఈ సంవత్సరం 277,97 కోట్లకు పెరిగిందని శ్రీ భట్టాచార్య పేర్కొన్నారు.

కాలేజీ పత్రృత్వ పోటీలు

తిరుపతి, ఫిబ్రవరి 28

తిరుపతిలో యిటీవల జరిగిన కాలేజీ పత్రృత్వ పోటీల్లో ఇంగ్లీషుకు పద్మావతి కళాశాల విద్యార్థిని కుమారి ఉమారాణికి, తెలుగుకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కాలేజీ విద్యార్థి పి. వి. రామచేంద్రరావుకు ప్రథమ బహుమతులు వచ్చాయి.

ఆల్జీరియాలో అదనపు సైనిక బందోబస్తు

విద్రోహ చర్యలను అరికట్టడానికి ప్రభుత్వ ఏర్పాటు

తన ఆధ్వర్యములో ఉన్న బలాలన్నిటినీ వినియోగించి అల్జీరియాలో విద్రోహుల అల్లర్లను అణచమని సర్వసేనాని జనరల్ బారైస్ ఆలియర్స్‌ను ఫ్రెంచిప్రధాని మైకల్ డిబ్రే ఆదేశించారు. కీలక ప్రాంతములన్నిటికీ అదనపు దళములు పంపబడుతున్నవి

అల్జీరియాలోఉన్న ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి జియస్ మారిన్ పరిస్థితులను వివరించడానికి ప్యారిస్‌కు బయల్దేరాడు. అక్కడ వారు అధ్యక్షుడు డిగాల్ యమ్. దేబ్రే తదితర మంత్రిమండలి సభ్యులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ఫ్రాన్సుతో కొన్ని షరతుల విషయంలో జాతీయవాదులు ఒప్పుకొన్నారని అంగీకారం కుదరని ఇతర విషయాలను గురించి తిరిగి రహస్య సమావేశం జరుగవచ్చునని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

ఇటీవల జరిగిన తుదిరహస్య సమావేశంలోనే అన్నివిషయాలు పరిష్కరింప బడవచ్చునని ఆశించబడింది. కానీ, అలాజరుగనందున ప్రభుత్వ విధానాలలో ఇంకొంత మార్పులను తేవచ్చునని విశ్వసింపబడుతున్నది.

నల్లకుంటలో ధర్మవైద్యశాఖ

లయన్స్ క్లబ్‌వారి కృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 28

హైదరాబాదు లయన్స్‌క్లబ్ వారిచే ధర్మవైద్యశాల యిటీవల నల్లకుంటలో ప్రారంభించబడింది. దానికి జిల్లా క్లబ్ గవర్నరు శ్రీ టి. సుందరం ప్రారంభోత్సవం చేసారు.

ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ కేంద్రం వారు దీనికి ఒక వందరూపాయలు విరాళమిచ్చినట్లు, దీనిని ప్రభుత్వం ఒక సెంటరుగా చేయడం జరుగుతున్నదని శ్రీ సుందరం చెప్పారు.

వీదలకు యిటువంటి ధర్మవైద్య కేంద్రం చాలా వుపకరిస్తుందనీ, పూర్వం కొన్ని రోగాలు భూత పిడితములైనవని నమ్మి భూతవైద్యుని దగ్గరకు తీసుకు వెళ్లేవారు. క్రీస్తుకు 4000 సంవత్సరాల ముందు ఈజిప్టు వాసులు మట్టి బోటి మాత్రలు యిచ్చేవారు. ఐదువేల సంవత్సరాల క్రితమే టీకాల పద్ధతి కనిపెట్టబడింది చైనాలో. ఎన్నిసోట్ల ఎన్ని కనిపెట్టబడినా ప్రతి విషయం అథర్వణ వేదంలో అంత క్రితమే వుదహరింపబడినట్టు భారతీయులు చెబుతున్నారు.

ప్రపంచ శాస్త్రవేత్త డా॥ సుప్రాత 600 రకాల ఆపరేషన్లు, 100 ఆపరేషన్ పనిముట్లు కనిపెట్టారు. 1100 రోగాలను వీరు వివరించారు. అట్టి వైద్యశాస్త్రవేత్తలు యింకా ఎందరో వున్నారనీ, వారి అనుభవాలన్నీ అందరికీ ఎంతో వుపయోగకారి అని డా॥ వకీలు విశదీకరించారు.

డా॥ పి. కె. పరూఖ్ యీ వైద్యశాలకు సేవ చేయడానికి వాగ్దానమిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్సు, డ్రగ్గిస్టు అసోసియేషన్, అలెంబిక్ డిస్ట్రిబ్యూటర్సు, శాంతి పబ్లిసిటీ, ఐ. సి, ఐ. డిస్ట్రిబ్యూటర్సు మున్నగువారు మందులనిచ్చి సహకస్తామని చెప్పారు.

రేణిగుంట నుండి తిరుపతి "బ్రాడ్ గేజ్" నిర్మాణం

(ఆంధ్రభూమి విలేఖరి)

తిరుపతి, ఫిబ్రవరి 28

రేణిగుంటనుండి తిరుపతివరకు బ్రాడ్ గేజి నిర్మాణంజరిపే విషయం మూడవ ప్రణాళిక కాలంలోనే ఆలోచించ బడుతుందని రైల్వేమంత్రిత్వ శాఖవారు తిరుపతి పురపాలక సంఘానికి హామీ యిచ్చారు. అయితే నిధుల అందుబాటు మీద ఇది ఆధారపడి ఉంటుంది.

నేడే బహుమతి బాండ్ల డ్రా

హైదరాబాదు, ఫిబ్రవరి 28

హైద్రాబాదులో 1 మార్చి 1962 నేదీన జరిగే ఏడవ బహుమతి బాండుల డ్రా సందర్భంలో యీ దిగువ వారిని పర్యవేక్షాధికారులుగా నియమించారు.

శ్రీ అక్బర్ అలీఖాన్ (చైర్మన్) శ్రీమతులు ఎ. శ్యామలాదేవి ఎన్. డి. కృష్ణారావు, మన్నన్ చూడమ్మ, నేషనల్ సేవింగ్సు డైరెక్టరు, హైద్రాబాదు కలక్టరు, శ్రీ ఎం. డి. లైమ, పి, ఎన్. జి. జాస్టిస్టులు మెంబర్లు.

పై బాండుల ఫలితాలను ఢిల్లీనుండి. హైదరాబాదు రేడియో కేంద్రం నుండి రాత్రి 8-45 లకు ప్రసారం చేస్తారు.

రెండు శతాబ్దాలు నిద్రించిన గ్రేట్ బరిష్‌హార్స్

డబ్లిన్, ఫిబ్రవరి 28

ఇక్కడి ట్రినిటీకళాశాలలో "గ్రేట్ బరిష్‌హార్స్" అనే తంతీవాయిద్యాన్ని శతాబ్దాలపాటు అసలు ముట్టుకోకుండా మళ్ళీ వాయించారు. లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో దీని పునర్నిర్మాణం జరిగింది, వ్రవీణుల బృందం వీటిని పరిశోధించి బాగుచేశారు. జాగైనతరవాత కొన్నిసార్లు దీన్ని వాయించారు. దీన్ని ఐర్లాండునుంచి రోమ్‌కు చాలాకాలంక్రితం పంపించారనీ హాటికన్‌లో భద్రంగా ఉంచబడిందనీ, ఆయనదాన్ని పోప్ మళ్ళీ ఇంగ్లాండురాజుకు పంపించాడనీ, ఆయనదాన్ని మళ్ళీ ఒక ఐర్లాండు దేశపు లోబుల్ మన్‌కు యిచ్చి ఉండవచ్చనీ తెలుస్తున్నది. యీ పోప్,రాజు ఎవరనేది సరిగా తెలియదు. ఒక ఐర్లాండు దేశపు వ్రవీణుని అభిప్రాయంప్రకారం యీవాయిద్యం 15వ శతాబ్దారంభంలో తయారయింది.

క్రమం తప్పకుండా ఆదాచేయండి

గడువు డిపాజిటు పాదుపు పథకం

వివరాలు ఏ పోస్టు ఆఫీసులో నైనా లభిస్తాయి

DA 41/414

గిరిరాజ్ కాలేజీలో క్రీడాదినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 28

మొట్టమొదటిసారి చాల వేడుకగా ఇటీవల జరిగిన గిరిరాజ కళాశాల క్రీడాదినోత్సవానికి జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు.

అందముగా అలంకరింపబడిన కాలేజీ హాలులో ప్రార్థన గీతంతో సమావేశం ప్రారంభించారు.

ప్రిన్సిపాలు శ్రీ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, ఆటలు మనిషికి ఆనందాన్ని, ఆరోగ్యాన్ని కలుగచేయటానికి తోడ్పడతాయని చెప్పారు శ్రీ రమణారెడ్డి. శ్రీమతి కృష్ణవేణి రెడ్డి సమావేశానికి వచ్చి అధ్యక్షత వహించినందుకు కృతజ్ఞత తెలిపారు

క్రీడా దినోత్సవాన్ని చాల వేడుకగా జరుపుటకు కృషిచేసిన కాలేజివిద్యార్థులు శ్రీ శర్మ, విద్యాధర్. శాస్త్రీలను ప్రిన్సిపాల్ మెచ్చుకున్నారు.

జనరల్ కేప్టెన్ శ్రీ శంకర రెడ్డి తమ రిపోర్టులో కాలేజీలో ఆటలపోటీలకు తగినన్ని వసతులు లేకపోయినప్పటికి విద్యార్థులు చూపిన ఓపికను, పట్టుదలను మెచ్చుకున్నారు.

శ్రీ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పోటీలలో చూపిన ఉత్సాహానికి వారి నభినందించారు

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఇదివరకు కైలుగా నున్న ప్రదేశం ఇప్పుడు విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతున్నది అన్నారు. విద్యార్థులు చదువులోను ఆటలలోనూ గొప్పవారై పేరుతేవాలని ఉద్బోధించారు.

శ్రీమతి రెడ్డి వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు మొత్తం 200 బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ శంకర రెడ్డి వందనసమర్పణ గావించారు.

ఇరకం దీవినుంచి ఖాళీగా తిరిగి వచ్చిన బ్యాలెట్ పెట్టెలు

గూడూరు, ఫిబ్రవరి 28

సూళ్లూరుపేట నియోజకవర్గానికి సంబంధించిన శ్రీ హరికోటదీవులకు చెందిన ఇరకందీవి పోలింగుస్టేషనునుండి బ్యాలెట్ పెట్టెలు ఖాళీతిరిగి వచ్చాయి ఆ దీవిలో 700 మంది ఓటర్లు వున్నారు.

సూళూరుపేట నియోజకవర్గంనుండి ఎన్నికైన అభ్యర్థి వివరం నిన్న ప్రకటింపబడింది.

ఇతర ఫిల్టర్ సిగరెట్లన్నిటికంటె సిమ్లా నే ఎక్కువమంది త్రాగటానికి గల కారణం

ఫిల్టర్‌వలన తాజాతనం

అసలైన పొగాకు రుచి

సున్నితమైన ఫిల్టరు, చక్కగా పదునుచేయబడి మేవాసన గలిగిన పొగాకు సిమ్లా ను అసలైన పొగాకు రుచి కలిగియున్న ఫిల్టరు, తాజా సిగరెట్టుగా చేయుచున్నవి



కెన్నెడీసతిఆశయాలు అభిరుచులు

మార్చి 4వ తేదీని న్యూఢిల్లీకి శ్రీమతి జాన్ ఫిట్జెరాల్డ్ కెనెడీ చేరుకొంటున్నది. భర్త అమెరికా ప్రెసిడెంటుగా ఉన్న సమయంలో భారతదేశం సందర్శించిన తొలి అమెరికన్ మహిళ ఆమె.

గత నవంబరులో అధికార పూర్వకంగా ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా సందర్శించినప్పుడు భారతదేశం సందర్శించవలసిందిగా ఆమెను ఆహ్వానించారు.

కళాభిమాని

శ్రీమతి కెనెడి కళాప్రియ, ఆమె చ్యూర్ కళాకారిణి. తాము భారతదేశంలో పర్యటించే 17 రోజులలోనూ సాంస్కృతిక, కళా కేంద్రాలయిన బెంగుళూరు, మైసూరు, బనారస్, కలకత్తా ఉదయపూర్, జైపూర్, ఆగ్రా, న్యూఢిల్లీ వగైరాలు సందర్శిస్తుంది.

శ్రీమతి కెనెడీ స్వరూపం, భార్యగా మాతృమూర్తిగా తన కుటుంబానికి చేసే సేవల ఫలితంగా అమెరికాలో అబాల గోపాలం గౌరవ మర్యాదలను, అనురాగాభిమానాలను చూరగొన్నది. తల్లిగా, ఇల్లాలుగా స్త్రీలందరు తమ విధులను నిర్వర్తించటం ప్రథమ లక్ష్యమని ఆమె భావిస్తుంటుంది.

మాతృమూర్తి

ప్రెసిడెంటు భవనం వైట్ హౌస్‌లో అన్నిటికంటే ముఖ్యంగా తన భర్త కూ, 4 ఏళ్ళ వయస్సుగల కారొలైన్, ఏడాది పిల్లడు జాన్‌లకూ కావలసిన సదుపాయాలు చూసిగాని, ఇతర విషయాలలో జోక్యం కలిగించుకొనదు. ప్రపంచంలో అన్నింటికంటే కుటుంబపెన్న ప్రప్రథమ కర్తవ్యమని ఆమె ధృఢ విశ్వాసం.

పిల్లల పెంపకంలో శ్రీమతి కెనెడికి సందిగ్ధ భావాలంటూ లేవు వారిని ప్రేమానురాగాలు భద్రత. క్రమశిక్షణంతో పెంచాలంటుందామె

"పిల్లలను మీరు సరిగా పెంచలేకపోతే, తతిమ్మా విషయాలలో మీరెంత గొప్ప వారయినా లాభం లేదు" అన్నది.

అమెరికన్ తొలి మహిళ [ప్రెసిడెంట్ సతి]ని గురించి ప్రజలలో ఇంత వరకూ ఉన్న భావాలకు శ్రీమతి కెనెడి వినూత్నత్వాన్ని కలిగించిందనవచ్చు.

ప్రెసిడెంటు భవనంలో ఇంతకు ముందు జరిగే విందులు మొదలైనవాటిలో కొంత బెట్టుపరి కనిపిస్తుండేది. ఇప్పుడు అతిథులందరు తాము స్వగృహాల్లో ఉన్న అనుభూతి పొందుతున్నారు. ఆమె వైట్ హౌసును 18, 19 శతాబ్దాలకు చెందిన కళాఖండాలతో తిరిగి అలంకరించింది. అమెరికన్ కళ, చరిత్రల ప్రదర్శన మందిరంగా అది కనిపిస్తుంది. ఆ భవనం నిర్మించి 143 సంవత్సరాలయింది. ఇంతకు ముందెన్నడు ఇలాంటి మార్పులు జరుగలేదు.

నూతన పోకడలు

అమెరికా, తదితర దేశాలకు చెందిన కళలపట్ల ఆమె అత్యంత అభిరుచి కలిగి ఉంది. "ఫ్యాషన్ల నిపుణురాలుగా ఉండటమంటే నాకు సుతరామూ గిట్టదు" అని అంటున్నా, సౌందర్య పోషణ ఆమెలో ఎంతో కనిపిస్తుంది.

అమెరికన్ అంతర్యుద్ధంలో పోరాడేందుకు ఫ్రాంస్సునుంచి లాఫాయెట్‌తో అమెరికా వచ్చిన బోవీర్ల కుటుంబానికి శ్రీమతి కెనెడి చెందినది. పిన్నవయస్సులోనే వైట్ హౌసుకు వచ్చిన అమెరికన్ తొలి మహిళల్లో శ్రీమతి కెనెడి [31] మూడవది. [తతిమ్మా ఇద్దరు: అమెరికా 10 వ. 24 వ ప్రెసిడెంట్లుగా పని చేసిన జాన్ టైలర్, గ్రోవర్ క్లీవ్‌ల్యాండ్‌ల భార్యలు] ఆమె వాసార్ కాలేజి. పారిస్‌లోని సోర్బాన్‌లలో చదువుకొన్నది. పత్రికా రచనలో జార్జి వాషింగ్టన్ యూనివర్శిటీ డిగ్రీ సంపాదించింది. వాషింగ్టన్ టైమ్స్-హెరాల్డ్ పత్రికలో పని చేసింది. వివిధ వృత్తుల వ్యక్తులతో ఇంటర్వ్యూలు జరుపుతూ, వారి ఫోటోలు తీయటం ఆమె ఉద్యోగం.

శ్రీ కెనెడి సెనేటరుగా [మేసచుసెట్] ఉన్నప్పుడు ఇంటర్వ్యూ నిమిత్తం ఆమె మొట్టమొదట కలుసుకొంది. హెచ్ పరిచయం సన్నిహితమై 1953 సెప్టెంబరులో వివాహానికి దారి తీసింది. వివాహంతో ఆమె రాజకీయాలపట్ల ఆసక్తి చూపసాగింది. భర్త రాజకీయ జీవితంతోపాటు ఆమె శ్రద్ధాసక్తులు కూడా అభివృద్ధి చెందినవి. 1960 నవంబరులో ప్రెసిడెంటుగా శ్రీ కెనెడి ఎన్నిక కావటంతో అవి మరింత అధికమైనవి.

అమెరికన్ తొలి మహిళగా శ్రీమతి కెనెడి విదేశాలు సందర్శించటానికిది మూడవసారి. క్రిందటేడాది ప్రెసిడెంటు కెనెడీతో యూరప్‌కూ, ఇటీవల లోటీన్, అమెరికాకు వెళ్ళి వచ్చింది. ఈ రెండు యాత్రలలోనూ ప్రజలు ఆమెకు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు.

అమెరికా జాతీ ప్రెసిడెంట్లు సతిమణి శ్రీమతి ఫిట్జెరాల్డ్ కెనెడి వచ్చే నెలలో 17 రోజులపాటు ఇండియాలో పర్యటించుచున్నది ఈ దేశంలో విమానాలు, రైళ్లు, పడవలు, ఏనుగులమీద. ఇంకా బహుశా బళ్ళమీద కూడా 6,000 మైళ్ళకుపైగా పర్యటిస్తుందామే

ప్రధాని నెహ్రూ ఆయన సుమారై శ్రీమతి ఇందిరాగాంధీల ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆమె ఇండియాకు వచ్చి ప్రధాన చారిత్రక, సాంస్కృతిక ప్రాంతాలను దర్శిస్తుంది శ్రీమతి కెన్నెడీ మార్చి 4వ తేదీన న్యూఢిల్లీ చేరుకొని, పర్యటన ప్రారంభిస్తుంది. ఆమె ఈ చారిత్రక, సాంస్కృతిక ప్రాంతాలను దర్శించాలని ఆమెకూ, నెహ్రూకి ప్రభృతులకు ఉన్న కోరిక

శ్రీమతి కెన్నెడీ భారత ప్రముఖులను సాంఘిక సమావేశాలలో కలుసుకొంటూ ముఖ్యంగా చూచే ప్రాంతాలు, తేదీలు ఇవి రమణీయమైన మైసూరు (మార్చి 6-8), కలకత్తాలో అనాథ శరణాలయాన్నో, ఆస్పత్రినో దర్శిస్తుంది, ప్రాచీన భారత పుణ్యక్షేత్రం కాశీ (మార్చి 11-12); వెన్నెలరాతి తాజ్ మహల్, దాని సమీపంలోఉన్న ఫతేపూర్ సిక్రీల సందర్శనం (మార్చి 15), ఉదయాపూర్, జయపూరులు (మార్చి 16-20)

కన్నులపండువచేసే ఈ పర్యటనచివరి రోజైన మార్చి 21 న ప్రధాని నెహ్రూ ఇంట అనందోత్సాహాలు వెల్లివిరిసే హోలీ పండగా ఉత్సవంతో సమాప్తమౌతుంది.

శ్రీమతి కెన్నెడీ కార్యక్రమంలోని ముఖ్య విశేషాలలో కొన్ని ఇవి,

శ్రీమతి కెన్నెడీ మార్చి 4వ తేదీన సుమారు అర్ధరాత్రివేళకు పాలం విమానాశ్రయాన్ని చేరుకొని. ఆ మరునాడు ప్రెసిడెంటు రాజేంద్రప్రసాదును కలుసుకొంటుంది. ఆ తరువాత ఆమె-అమెరికా ప్రథమ - మహిళరాజఘాటుకు వెళ్ళి మహాత్మాగాంధి సమాధిమీద తెల్ల గులాబీ పుష్పమాలను పెట్టి జోహారు అర్పిస్తుంది.

సాయంకాలం రాయబారి గాల్‌బ్రెత్ ఇంట శ్రీమతి కెన్నెడీ గౌరవార్థం విందు ఏర్పాటు చేయబడుతుంది. దానితో ఢిల్లీలో ఆమె తొలి కార్యక్రమం సమాప్తి. శ్రీ గాల్‌బ్రెత్ ఇంట జరిగే విందులో ఒక ముఖ్య విశేషం అమెరికా ఇండియా, ఇటలీ, ఫ్రాన్సులు పెయింటింగుల ప్రదర్శనం. న్యూయార్కులోని మోడరన్ అర్ట్ మ్యూజియం వారు అమెరికన్ రాయబారుల కార్యాలయాల్లో కళాఖండాలను ఏర్పాటుచేయాలనే - కార్యక్రమాన్ని అనుసరిస్తూ గాల్‌బ్రెత్ దంపతుల ఇంటిలో అలంకరణకు వీటిని పంపారు.

విందు తరువాత శ్రీమతి కెన్నెడి మైసూరు, బెంగుళూరు, కలకత్తా, కాశీ నగరాలలో ఏడు రోజులు పర్యటిస్తుంది. ఆమె మైసూరులో ఉండగా పంచవర్ష శోభితంగా అలంకరించబడిన ఏనుగులు, గుర్రాలను, పల్లకీలను చూస్తుంది.

కలకత్తాలో శ్రీమతి కెన్నెడీ కార్యక్రమాలలో రెండు ఇవి, ఒక అనాథ శరణాలయాన్నో ఆస్పత్రినో దర్శించడం; ఒక చర్చిలో ప్రార్థనలకు హాజరవడం.

తరువాత ఆమె చూసేది సువర్ణమయ విశ్వనాథాలయం, ఇంకా 1500 పెద్ద అలయాలు ఉన్న కాశీకా నగరం దానిలో అద్భుతమైన వస్త్రాలు, అల్లికపనులు కూడా ఆమె చూచి. అవి తయారుచేసే సుతారుల కేంద్రాలను దర్శిస్తుంది.

శ్రీమతి కెన్నెడీ గంగానదిలో బోటుమీదవెళ్లి వివిధ ప్రాచీన సంప్రదాయాలుగల ఘాటులను తిలకిస్తుంది. దానితో బెనారస్ పర్యటన సమాప్తి

మార్చి 12వ తేదీకి తిరిగి ఢిల్లీ చేరుకొని, ఆ తరువాత మూడు రోజులు ప్రధాని నెహ్రూ ప్రభృతులతో కలసి పరిసర గ్రామాలను, ఒక ఆస్పత్రిని లేదా అనాథ శరణాలయాన్ని దర్శిస్తుంది. జాలలు తయారుచేసిన కళాఖండాలను కొన్నింటిని శ్రీమతి ఇందిరాగాంధీకి బహూకరిస్తుంది

మళ్ళా మార్చి 16వ తేదీన ఆమె మరొక ఆరు రోజుల పర్యటనకుబయలు దేరుతుంది. ఈ సారి మొదట అక్బర్ చక్రవర్తి 400 సంవత్సరాల క్రిందట ఫతేపూర్ సిక్రీలో పాలరాయి ఎర్ర రాళ్ళతో నిర్మించిన కోటనుచూస్తుంది. ఆ రాత్రి వెన్నెల వెలుగులో లక్ష్మీదాది కళాప్రియులను తన్మయం చేసిన తాజ్ మహల్‌ను దర్శిస్తుంది.

ఆ తరువాత రాజస్థాన్‌లోని ఉదయపూర్, జయపూర్‌లకు వెడుతుంది. ప్రాచ్యఖండంలో వెనిస్ సరోవరంవంటిదని పేరుపొందిన ఉదయపూరులో శ్రీమతి కెన్నెడీ అనేక ధ్వనిపాలతో నిండిన పిచోలా సరస్సులో లోటు మీకారు వెడుతుంది. కళాసంపదకు, కళాకారులకు ప్రఖ్యాతి చెందిన జయపూరులో ఏనుగు అంబారీ ఎక్కి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పాలరాతి పాతకోట అయిన అంబర్‌కు వెడుతుంది

ఆమె జయపూరులో ఉండే రెండు రోజులలో నగరంలోని కళా కేంద్రాలను, రమణీయ ప్రాంతాలను దర్శిస్తుంది.

శ్రీమతి కెన్నెడీ ఇవన్నీ ఆయన తరువాత మార్చి 21వ తేదీకి ఢిల్లీకి తిరిగి వచ్చి, ప్రధాని నెహ్రూ ఇంట జరిగే హోలీ పండగ వేడుకలు తిలకిస్తుంది. దుర్మార్గం ఓడి సన్మార్గం జయం పొందుతుందనే చిహ్నంగా జరిగే వేడుకలలో ప్రజలు ఎంతో ఆనందోత్సాహంతో ఉంటారో ఆమెకు సుగ్రాహ్యమయే సందర్భం ఇది.

బ్రాడ్వేలో ప్రథమ భారత నాటక ప్రదర్శనం

న్యూయార్కు, ఫిబ్రవరి 28

"ఇఎస్. ఫారెస్టర్ రచించిన అద్భుత నవల 'ఏ ప్యాసేజ్‌టు ఇండియా' నుంచి శాంతారామారావు హృద్యందమమైన నాటకాన్ని ప్రదర్శించి కన్నులపండువ చేసింది." అని న్యూయార్క్ టైమ్స్ విమర్శకుడు వాలార్డ్ టాబ్‌మన్ వ్యాఖ్యనించారు

ఈ నాటక ప్రదర్శనం బ్రాడ్వేలో జరిగింది. ఇండియా గురించి ఒక ఇండియన్ రచించిన నాటకాన్ని బ్రాడ్వేలో ప్రదర్శించడానికి ఇదే మొదటిసారి. ఫారెస్టర్ రచించిన ప్రఖ్యాత నవలలోని ఎ ఒక చక్కని సన్నివేశము చెడకుండా మిస్ రామారావు ఈ నాటకాన్ని తయారు చేసింది.

ఇటీవల ఈ నాటకాన్ని న్యూయార్క్ లోని అంబాసడర్ థియేటరులో ప్రదర్శించ నారంభించారు. సంప్రదాయ ప్రకారం మొదటి రోజు ప్రదర్శనానికి అమెరికాలో ఇండియా రాయబారి బి. కె. నెహ్రూ, న్యూయార్కులో ఇండియా కాన్సుల్ జనరల్ ఎస్. కె. రామ్ మొదలైన అనేకమంది ప్రముఖులు ఆహ్వానించబడ్డారు.

మిస్ శాంతారామారావు ఈనాటకాన్ని మొట్ట మొదట రెండు సంవత్సరాల క్రిందట అస్ఫర్డ్‌లో రచించి, లండన్ వెస్టెండ్‌లో వరుసగా ఎనిమిదినెలలపాటు ప్రదర్శించింది. న్యూయార్కుకు రాకపూర్వం జాన్టేన్ నగరంలో కూడా కొన్నాళ్ళు ఇది దిగ్విజయంగా ప్రదర్శించబడింది.

తన నవలను అధారంగా తీసుకొని రచించి ఈ నాటకం తనకు సంపూర్ణ సంతృప్తి కలిగించినదని శ్రీ ఫారెస్టర్ అన్నారు. ఆమె మొదటి అంకాన్ని రచించిన తీరులో విమర్శించవలసిందేమీ లేదన్నారు. ఆయన తన నవలను నాటకరూపంలోని మార్పాలని ఏన్నడూ అనుకోలేదు. పైగా, అనేక ఫిల్ము కంపెనీవారు దానిని ఫిల్ముగా తీయడానికి అనుమతి ఇవ్వవలసినదంటే ఆయన నిరాకరించారు. కూడా అయినప్పటికీ, మిస్ రామారావు అడగగానే ఆయన ఒప్పుకొన్నారు. ఆమె ప్రాసినది అయనకు సంపూర్తిగా తృప్తి కలిగించింది.

మిస్ శాంతారామారావు నవలలు, వ్యాసాలు, విమర్శలు రచించి దిట్ట అనిపించుకొన్నది. కాశ్మీరీయ న్యాయంగా ఒకరు "భారతదేశం గురించి భారతీయుడు వ్రాసిన ఏ నాటకం ఇంతవరకు బ్రాడ్వేలో ప్రదర్శించబడలేదు"అని అనగా ఆమె విని,అప్పటినుంచి అదొక సవాలుగా తీసుకొన్నది. మొదట బ్రిటిష్ ప్రేక్షకులకోసం ఈ నాటకాన్ని తయారుచేసి, అమెరికాలో ప్రదర్శన నిమిత్తం దానిలో చాలా మార్పులు చేసింది. ఎందుకంటే, ఇండియా గురించి బ్రిటిష్‌వారికి తెలిసి నంతగా అమెరికనులకు తెలియదు.

రెండు దేశాల ప్రజలు పరస్పరం అర్థం చేసుకోవాలనేది ఈ నాటకంలోని ఇతివృత్తం. దానిమీద ఆధారపడి చక్కని సన్నివేశాలతో నాటకం హృద్యంగమంగా ప్రారంభమవుతుంది. ఒక దేశంవారు ఇంకొకరికి తమ అభిప్రాయాలు భాషా వైవిధ్యంవల్ల తెలుపుకోలేకపోతున్నారనే విషయంవల్ల చివరికి నాటకంలోని పాత్రలు విచారగ్రస్తులవుతారు.

నాటకంలోని డాక్టర్ అజీజ్ పాత్రను సమర్థ నటుడైన శ్రీ జియా మెహిద్దీన్ నటించడం సంతోషపడవలసిన విషయం. "శ్రీ మెహిద్దీన్ అద్భుతంగా నటించారు." అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది. మొగల్ దర్బారులమీద మక్కువ సునిశిత గ్రహణ శక్తి విశాల హృదయం, రీవిగల ఈ యువ నటుడు ఈ నాటకంలో హీరో

నాటకంలో డాక్టరు అజీజ్‌కు మిత్రుడైన మిస్టర్ ఫీల్డింగ్ వేషాన్ని శ్రీఎరిక్ పోర్ట్ మన్ అనే బ్రిటిష్ నటుడు ధరించాడు. అయన తనపాత్రనుజాకచక్యంగా నిర్వహించారు. అమెరికన్,బ్రిటిష్ థియేటర్లకు చిరపరిచితురాలైన క్లాడిన్ కూపర్ మిసెస్ మూర్ అనే వృద్ధురాలి వేషాన్ని గొప్పగా ఒప్పించింది

యువ భారత నటుడు శ్రీ సయ్యద్ జాఫ్రీ ప్రొఫెసర్ గాడ్‌బోల్ పాత్రలు చక్కగా నటించారు. అది సహాయక పాత్ర అయినప్పటికి తన నటనాకౌశలంవల్ల ప్రేక్షకులమన్ననలుపొందారు.

మొదటిరోజు ప్రదర్శనంలో తెరపడినప్పుడెల్లా ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు. మేధను కదలేలా ఈ నాటకాన్ని ప్రేక్షకులేమి, విమర్శకులేమి చాలా మెచ్చుకొన్నారు. ప్రదర్శనానంతరం ప్రేక్షకులు స్టేజీ లోపలకు వెళ్ళి మిస్ శాంతారామారావును, నటీనటులను అభినందించారు. ఆ ప్రేక్షకులు అన్న మాటలలో కొన్ని పరిచ్ఛేదనకలు ఇవి

"నేను నకిలుగ్గయిపోయాను. ఇంతకంటె గొప్పగా ఉండడంకల్ల" "ఇటువంటి నాటకాలు ఇంకా రావాలి" "ఒక సున్నిత సన్నివేశాన్ని చక్కగా నూపించారు."

తృతీయ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి

శీఘ్రగతిని దేశం పారిశ్రామికాభివృద్ధి పొందాలంటే విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం. ఒక విధంగా ఈ శతాబ్దాన్ని విద్యుచ్ఛక్తి యుగం అనవచ్చు ఇటాకు బయట కూడా ఈ 'శక్తి' మన అనేక విధాల ఉపయోగపడుతున్నది

బొగ్గు, లిగ్నైట్, ఆలపొతాలు, యురేనియం, థోరియం, నూనె సహజ వాయువులు - మొదలైన మూలవనరుల నుండి విద్యుచ్ఛక్తిని తయారు చేయవచ్చును. రిపైసరి గ్యాసులు సముద్ర తరంగాల శక్తి, వాయు శక్తి భూమి ఉష్ణ శక్తి. సూర్యరశ్మి ద్వారా కూడా విద్యుచ్ఛక్తిని సాధింపవచ్చును ఈ అన్నిటినీ ఉపయోగించుకునే సామర్థ్యం మరికొన్ని ప్రణాళికలు అమలు పరచుకొన్న తరువాత మనం సాధింపగలము.

జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి మామూలుగా చౌక. ఎందుకంటె ఇంధనముతో అవసరం లేదు. అయితే జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పటానికి చాలా కాలం పట్టుతుంది. విదేశీ మారకద్రవ్యంతో ఎక్కువ అవసరం లేకపోయినా వ్యయం మట్టుకు ఎక్కువగానే వుంటుంది. రైల్వేలకు, పరిశ్రమలకు పనికిరాని తక్కువ రకం బొగ్గు గనులవద్ద బొగ్గు వాషరీస్ వద్ద విస్తారగా లభిస్తుంది. ఈ ప్రాంతాలు బొగ్గు విద్యుచ్ఛక్తి కేంద్రాల స్థాపనకు పనికి వస్తాయి నూనె ద్వారా (డీసెల్ నూనెగాని లేక ఫర్నెస్ నూనెగాని) విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటం బొగ్గు విద్యుచ్ఛక్తి కన్న, జలవిద్యుచ్ఛక్తి కన్న చాలా ఖర్చుతో కూడుకొన్నట్టిది. అనలు డీసెల్ నూనె కూడా తగినంత లభించటం లేదు. దిగుమతి చేసుకొనవలసి వస్తోంది. కాబట్టి ఈ రకం ఉత్పత్తిని ముఖ్యంగా మారుమూల ప్రదేశాలకు గాని లేక చిన్న ప్రయోగాత్మక పథకాలకు గాని పరిమితం చేయవలసి వుంటుంది. ఇటీవల న్యూక్లియర్ శక్తికి ప్రత్యేక ప్రాముఖ్యం హెచ్చింది. దేశంలో కొత్తగా యురేనియం దొరికే చోట్లు కనుగొనబడ్డాయి. ఈ యురేనియం డిపాజిట్లు, ప్రపంచంలో కెల్లా ఉత్తమంగా పరిగణింపబడే థోరియం డిపాజిట్లు కలసి న్యూక్లియర్ శక్తిని విస్తారంగా సమకూర్చగలవు. బొగ్గు గనులకు దూరంగాఉండి చౌక అయిన జలవిద్యుచ్ఛక్తి లభించినట్టి ప్రాంతాల్లో న్యూక్లియర్ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చు.

జలవిద్యుచ్ఛక్తి, బొగ్గు విద్యుచ్ఛక్తి డీసెల్ విద్యుచ్ఛక్తి కేంద్రాల్లో విద్యుచ్ఛక్తిఉత్పత్తి కయ్యే సగటు ఉత్పత్తి ఖర్చు వరుసగా కిలోవాట్ గంటకు ఈ విధంగా ఉంటుంది. 1.2 నయాపైసా, 3 న. పై. 25 న. పై. మొదటి ప్రణాళిక ఆరంభకాలం నాటికి దేశంలో మొత్తం విద్యుదుత్పాదన శక్తి 2.3 మిలియన్ కిలోవాట్లు ఇందులో 1.71 మిలియన్ కిలోవాట్లు ప్రభుత్వ పైవేటు రంగాల్లోని విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలకు చెందినట్టివి. 0.59 మిలియన్ కిలోవాట్లు పారిశ్రామిక సంస్థలు స్వయంగా తయారు చేసుకొన్నవి. మొదటి ప్రణాళిక చివరకు మొత్తం ఉత్పత్తి నలభై తొమ్మిది శాతం పెరిగింది. అంటే 3.42 మిలియన్ కిలోవాట్లు అయింది.

రెండవ ప్రణాళిక లక్ష్యం సత్వర పారిశ్రామికాభివృద్ధి. ముఖ్యంగా ప్రాతిపదిక పరిశ్రమల అభివృద్ధి. కాబట్టి విద్యుచ్ఛక్తి అభివృద్ధికి తదను గుణంగా ప్రాధాన్యం ఇవ్వబడినది. దేశంలో ఇంచుమించు అన్ని ప్రాంతాల్లోనూ విద్యుచ్ఛక్తికి గిరాకి చాలా పెచ్చింది. అవసరానికి తగినంతగా విద్యుచ్ఛక్తి లేదు అంటే అవసరం కన్న ఉత్పత్తి వెనుకబడిందన్న మాట. రెండవ ప్రణాళిక ప్రారంభం నాటికి మొత్తం ఉత్పాదన శక్తి 3.4 మిలియన్ కిలోవాట్లు వున్నది ఇందులో 2.7 మిలియన్ కిలోవాట్లు ప్రభుత్వ పైవేటురంగాల్లో విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలకు చెందినట్టివి 0.7. మిలియన్ కిలోవాట్లు పారిశ్రామిక సంస్థలు స్వయంగా ఉత్పత్తి చేసుకున్నవి రెండవ పరిణామిక ముగిసేటప్పటికి మొత్తం ఉత్పత్తి అరవయ్యేడు శాతం పెరిగింది. అనగా 5.70 మిలియన్ కిలోవాట్లకు పెరిగింది. రెండవ ప్రణాళిక తొలి లక్ష్యం అగవరంగా 8-48 మిలియన్ కిలోవాట్ల ఉత్పత్తి అయితే అదనంగా చివరకు ఉత్పత్తి కాయగలిగింది. 2.28 మిలియన్ కిలోవాట్లు. ఇందుకు ముఖ్య కారణాలు. రెండవ ప్రణాళిక తొలి సంవత్సరాల్లో తలెత్తిన విదేశీ ద్రవ్యమారకపు ఇబ్బందులు భాక్రానంగల్, హిరాకుడ్ వంటి భారీ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు కొన్ని పూర్తి అవటానికి కొంతవరకు ఆలస్యం జరగటం, మూడవ ప్రణాళిక తొలిసంవత్సరాల్లో విద్యుచ్ఛక్తి తరుగుగా వుండకుండా చూసేందుకై. విదేశీ ద్రవ్య మారకాన్ని సమకూర్చటానికి తగిన చర్యలు తీసుకొనబడినాయి

మొదటి ప్రణాళికలో విద్యుచ్ఛక్తి వ్యయం ప్రభుత్వ రంగంలో రు. 260 కోట్లుండగా పైవేటు రంగంలోరు.92 కోట్లు వుంది స్వయంగా విద్యుచ్ఛక్తిని తయారు చేసుకుంటున్న పారిశ్రామిక సంస్థలు మొదటి ప్రణాళికా కాలంలో అదనంగా సుమారు 10 కోట్లు వ్యయం చేసినై. రెండవ ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తిపై వ్యయం ప్రభుత్వ రంగంలో రూ. 625 కోట్లు, పైవేటు రంగంలో రు. 460 కోటు. రెండవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిపై మొత్తం రూ. 1017 కోట్లు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యక్ష సంబంధం వున్నదని మనకు తెలుసును. విసియోగమయ్యే విద్యుచ్ఛక్తిలో 75 శాతం కన్న ఎక్కువ భాగం పారిశ్రామికోత్పత్తికి తదితర ఉపయోగాలకు వినియోగమవుతోంది. ప్రాతిపదిక భారీ పరిశ్రమలకు మూడవ ప్రణాళికలోనూ ప్రాముఖ్యం చూపబడుతుంది. అంటే విద్యుచ్ఛక్తి విషయంలోనూ ముందు చూపుతో 'ప్లాన్' వేసుకోవలసి వుంటుంది. తృతీయ ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి ఉత్పాదనశక్తి 13.40 మిలియన్ కిలోవాట్లకు పెంచడమవుతుంది. అంటే ఉత్పత్తి రెండో ప్రణాళికతో పోల్చిచూస్తే 129 శాతం పెరుగుతుంది.

మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి వ్యయం రు. 1089 కోట్లు ఉంటుంది. [రూ. 1089 ప్రభుత్వ రంగంలోనూ 50 కోట్లు పైవేటు రంగంలోనూ]- ప్రభుత్వ రంగంలో జల విద్యుచ్ఛక్తి, థర్మల్ ఉత్పాదక పథకాలకు సుమారు రు. 661 కోట్లు. అణుశక్తికి రు. 51 కోట్లు, ప్రసారానికి పంపిణీకి గ్రామీణ విద్యుచ్ఛక్తికి రు. 327 కోట్లు కేటాయించబడినవి. మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి కార్యక్రమానికి విదేశీద్రవ్యమారకం రు. 320 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేయబడింది

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరిగితే కుటీర పరిశ్రమలూ, చిన్న పరిశ్రమలూకూడ అభివృద్ధి పొందడానికి అవకాశం ఎక్కువ గ్రామ ప్రాంతాలకు ఇవోధికంగా విద్యుచ్ఛక్తి అందజేయడానికి మూడవ ప్రణాళికలో ఏర్పాట్లు చేయబడినవి. మొదటి ప్రణాళిక పూర్తి యేటప్పటికి భారతదేశంలో 7400 గ్రామాలకు, పట్టణాలకూ విద్యుచ్ఛక్తి అభ్యమవుతుండేది రెండో ప్రణాళిక ముగిసేటప్పటికి ఈ సంఖ్య 29,000కు పెరిగింది. మూడవ ప్రణాళిక లక్ష్యం మరొక 20,000 గ్రామాలకు పట్టణాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం దీని అంచనా రూ. 105 కోట్లు.

మారుమూల ప్రాంతాలు దేశంలో అనేకం వున్నాయి. వీటిలో ఒకమాదిరి ఖర్చుతో జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను 10 నుంచి 100 కిలోవాట్ల శక్తిగల వాటిని ఏర్పాటు చేయవచ్చు 100 కిలోవాట్ల వరకు శక్తివున్న చిన్న జలవిద్యుచ్ఛక్తి యంత్రాలు దేశంలోనే ఇప్పుడు తయారవుతున్నాయి. కాలక్రమేణ డీసెల్ ఆల్టర్నేటర్ సెట్లకన్న తక్కువ ఖర్చుతో నడుపుకోవచ్చు. నిర్వహణ కూడా వాటికన్న సులభం. యంత్ర సామగ్రికిగాని, నడపటానికిగాని విదేశీ ద్రవ్యమారకం అవసరం ఉండదు. పరిశీలనలు జరపటానికి అట్టి కేంద్రాల స్థాపనకు పూనుకొని తోడ్పడటానికై కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థలో ఒక ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ రకమైన విద్యుచ్ఛక్తి అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధను చూపాలని తగిన కార్యక్రమాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన వచ్చింది

ఆంధ్ర ప్రదేశ్‌లో తలసరి విద్యుత్ వినియోగం 15 యూనిట్లు మాత్రమే. మొత్తం దేశానికి ఈ సంఖ్య 35 యూనిట్లు మన రాష్ట్రంలో మూడు మిలియను టిలోవాట్ల జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం వుంది. బొగ్గు నాలుగువేల మిలియను టన్నుల వరకూ ఇక్కడ దొరుకుతుందని అంచనా.

ఆంధ్ర ప్రాంతంలో మొదటి ప్రణాళిక కాలంలో 476 గ్రామాలూ. పట్నాలూ అదనంగా విద్యుచ్ఛక్తి సదుపాయంపొందాయి. తలసరి వినియోగం కూడా 2.5 యూనిట్లనుండి 7యూనిట్లకు పెరిగింది. అయితే యీకాలంలో తెలంగాణములో 19 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తిలభించింది. రెండోప్రణాళికా కాలంలో మొత్తం ఆంధ్రదేశ్‌లో విద్యుచ్ఛక్తిరూ.3285.76 లక్షలు కేటాయించబడినవి రెండోప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్య పథకాలు మాచ్‌ఖండ్ తుంగభద్ర, ఎగువ శీలేరు జలవిద్యుత్ పథకాలు తెలంగాణాలో థర్మల్ పథకాలు కొన్ని చేపట్టబడినవి. ఈ పథకాలు అమలు చేయడం వల్ల మొత్తం ఉత్పత్తి 128 820 కిలోవాట్లకు పెరిగింది తలసరి వినియోగం 15 యూనిట్లకు పెరిగింది

మూడో ప్రణాళికా కాలంలో రు. 64.94 కోట్ల ఖర్చుతో పద్దెనిమిది పథకాలు అమలు జరపటానికి నిశ్చయించడమైనది. అదనంగా 925 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది. మూడో ప్రణాళిక తొలి సంవత్సరంలో రు. 10 కోట్లు ఖర్చుచేయబడుతవి.

1960-61 సంవత్సరంలో ద్వితీయ ప్రణాళికలోని విద్యుత్పథకాలకు రూ. 359.84 లక్షల ఖర్చు కేటాయించబడింది. వీటిలో ప్రధానమైనది ఒకటి ఎగువ శీలేరు పథకం. ప్రథమ దశలో ఒక్కొక్కటి 60 వేల కిలోవాట్ల శక్తిగల ఉత్పాదక యంత్రాలు రెండిటిని నది ఎగువ భాగంలో ఏర్పాటు చేయాలని సంకల్పం. ఈ పథకం సమగ్ర పరిశీలన పూర్తి అయింది. సారపోకల సౌకర్యాలు, వసతి సౌకర్యాలకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలూ జరుగుతున్నవి. శ్రీశైలం జలవిద్యుత్పథకం మరొక ముఖ్యమైన పథకం.

అభ్యుదయ శాంతిపథంలో రాష్ట్రాన్ని దేశాన్ని నడపటానికి ఉపయోగపడే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ముందు ముందు సంవత్సరాల్లో ఇంకా పెరుగుతుంది.

నిరాయుధీకరణ: అమెరికా విధానంపై కెన్నెడీ వివరణ

ముందుగా జరగవలసిన కృషి అంతా జరిగి, ప్రభుత్వాల అధినాయకుల సమావేశం వల్ల "సాఫల్యానికి తోడ్పాటు" జరుగగల దనిపించినప్పుడు అధి నాయక సమావేశంలో సంతోషంగా పాల్గొనగలనని ప్రెసిడెంట్ కెనెడి ప్రధాని కృశ్చేవ్‌కి వ్రాశారు.

"ప్రభుత్వాల అధి నాయకులు సమావేశం అయినందువల్ల సమావేశ సాఫల్యానికి తోడ్పాటు జరుగుతుందని పించినప్పుడు ఏదశలో నైనాసరే అధి నాయక సమావేశానికి రావటానికి సిద్ధంగా ఉంటాను" అని శ్రీ కెనెడి తమ లేఖలో పేర్కొన్నారు.

గత

జర్మనీ శాంతి సంధి సాధన

ఉల్‌బ్రైట్, కృశ్చేవ్‌ల మధ్య ఒప్పందం కుదిరినట్లు వెల్లడి

మాస్కో, ఫిబ్రవరి 28

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు హెర్‌వాల్టర్ ఉల్‌బ్రైట్ గత రెండురోజులలో మాస్కోలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో రహస్యచర్చలు జరిపారు జర్మనీ శాంతి సంధి సాధన విషయంలోను సహకారసమస్యల విషయంలోను, వారి ఇరువురిమధ్య పూర్తి ఒప్పందం ఏర్పడినట్లు వెల్లడైనది.

ఈ ఒప్పందాన్ని అనుసరించి రష్యా తూర్పుజర్మనీకి ఒక అనుబంధ ఋణాన్ని ఇచ్చివారితో ఆర్థిక శాస్త్ర సాంస్కృతిక సంబంధాలను పెంచుకోవలసి ఉంటుంది

పురాతన బంగారు గనుల పరిశోధన

లండన్ ఫిబ్రవరి 28

ప్రపంచమంతటా బంగారంవ్యాపార కృష్ణాన్ని వ్యాప్తి చేయడానికి ప్రాచీన బంగారు గనులను పరిశోధించ డానికి గాను ఇద్దరు పారిశ్రామిక వేత్తలు, ఒక ఆస్ట్రేలియన్ మైనింగు ఇంజనీరు, యిద్దరు పరిశోధకులు మొత్తం అయిదు గురు కలసి పూనుకున్నారు. వేయిసం వత్సరాల క్రితం వున్న గ్లూగెలనే పల్లె టూరు వెళ్లారు. అక్కడ కొండలు ఒక విధమైన రంగులో వుండడంవలన దానికి క్రమం పి, కొంత త్రివ్వి, గనుల కార్యక్రమం మూసేశారు. తర్వాత కొంత కాలానికి మళ్లీ యాభైగనులు త్రివ్వడానికి ప్రారంభించారు. అందులో కొన్ని వారికి ఆశకలిగించాయి.

ఇప్పుడు త్రవ్వుతున్న గని చాలా విలువగలిగినదిగా కనబడుతోది.

దినితో వారిలో వుత్సాహం ఎక్కువైంది. అలా పరిశోధిస్తుండగా. బంగారంఅన్న రాగిపట్ల శ్రద్ధ ఎక్కువైంది వారికి.

మొత్తంమీద గనుల పరిశోధనలు నవీనపద్ధతుల్లో ఆచరించడం చాలా లాభదాయకంగా కనబడింది. మొదట్లో పనివారలకు తగు సౌకర్యాలు సంతృప్తిగా చేయలేకపోయినా, కొన్ని సంవత్సరాల కార్యక్రమం తర్వాత కొంత మెరుగ్గా కనిపించింది.

కొంతకాలం జరిగినతర్వాత దగ్గర జిల్లాలలోని గనులను గుత్తకుతీసుకుని వీటితో కలపాలనే వుద్దేశ్యం వారికి కలిగి ది. అయితే, అందుకు కావలసిన అధిక వ్యయాన్ని రాబట్టేందుకు, ఆ కొండల్లోని ఖనిజ సంపదను యితరులకు అమ్మి సొమ్ము రాబట్టవచ్చని వారు ఆలోచించారు

పై విధంగా ఆచరించిన కొంతకాలానికి ఆ గనుల వ్యవహారాల్లో అనేక చేతులు మారాయి. తరతరాలు గడవగా యాభైవేల పౌన్లు ఖరీదుగల బంగారం పైకి తీయగలిగి, ఆ ఖరీకి 1910 సంవత్సరంలో గనులు మూసేయబడ్డాయి.

పురాతన గనుల చరిత్రనుబట్టి ఆ పర్వతప్రాంతాల్లో బంగారం యింకా వుంటుందనే నిర్ణయంమీద ఆ అయిదు గురు అచ్చట పరిశోధన కార్యక్రమం సాగించడానికి నిశ్చయించుకుని, బంగారుగనుల కార్యక్రమం సాగిస్తున్నారు.

కలప పరిశ్రమ కమిటీ

కలప పరిశ్రమలో పని నిబంధనలను పరిశీలించడానికేర్పాటైన ఒక ప్రత్యేక కమిటీ మార్చి 7,8, తేదీలలో కర్నూలు జిల్లాలో పర్యటిస్తుంది. ఈ కమిటి ఏడవ తేదీ ఉ. 11 గంటలకు బెల్లెటీకివచ్చి ప్రతినిధి వర్గాలవారిని కలుసుకుని కలప అడితీలను, రంపపు మిల్లులు మొదలైన వాటిని సందర్శిస్తుంది. ఈ కమిటీ ఎనిమిదవ తేదీ ఉ. 10 గంటలకు ఆత్మకూరు వెడుతుంది. ఆ పరిశ్రమలో ప్రస్తుతం వున్న నిబంధనలు. అందులో సంభవించే ప్రమాదాలు, కార్మికుల పరిస్థితులను మెరుగుపరచటానికి తగిన సూచనలు మొదలైన వాటిని గురించి ప్రతినిధి వర్గాలు కమిటీలో చర్చిస్తాయి.

శ్రీమతి హిల్లెగొంకర్ ఆకస్మిక మరణానికి ఉపాధ్యాయులసంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 28

రాష్ట్రఉపాధ్యాయ సంఘ సికింద్రాబాదు శాఖఅధ్యక్షు, కార్యదర్శులు శ్రీమతి సమన్ హిల్లెగొంకర్ మరణానికి ఉపాధ్యాయుల పక్షాన సంతాపాన్ని తెలియ జేశారు.

"శ్రీమతి సమన్ హిల్లెగొంకర్ ఆకస్మికమరణవార్తవిని దిగ్భ్రాంతులమైనాము. న్యూ బోయిగూడా బాలికల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న వారి మరణం ప్రాథమిక విద్యారంగానికి కీడేరనిలోటుచేకూర్చింది" అని ఒక ప్రకటనలో వీరు తెలియజేశారు.

అల్జీరియా శాంతి ఒప్పందానికి ఆమోదం

పారిస్, ఫిబ్రవరి 28

ఫ్రాన్స్ - అల్జీరియా ఒప్పందాన్ని అల్జీరియా జాతీయ సభ ఆమోదించింది.

బలప్రయోగానికైనా సంసిద్ధమేనట

మధ్యఆఫ్రికాఫెడరేషన్ సమస్యపై రాయ్‌వెలస్కీ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 28

మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ విషయంలో తన విధానాలను అమలుజరిపే నిమిత్తం 'అవసరమైతే బలప్రయోగానికి కూడా సిద్ధమేనని రోడీషియా, న్యాసాలాండ్ ఫెడరేషన్ ప్రధాని రాయ్ వెలస్కీ నేడిక్కడ ప్రకటించారు. బ్రిటన్ ప్రభుత్వంతో ఈ విషయంపై అంతు తేల్చుకోవటానికై వచ్చినట్టు నేడు లండన్ విమానాశ్రయానికి చేరినవెంటనే వెలస్కీ ప్రకటించారు. ఫెడరేషన్ రద్దుకై తాను అన్నిటికీ సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు.

రోడీషియాకు నూతన రాజ్యాంగంపై నేడు బ్రిటన్ పార్లమెంటులో అధికారప్రకటన జరుగవలసిఉండగా, అంతకుముందే ఇక్కడికివచ్చిన వెలస్కీని, అనాహూతుడైన అతిథిగా అభివర్ణించటం జరుగుతున్నది నూతన రాజ్యాంగం విషయంలో వెలస్కీ జోక్యంవల్ల బ్రిటన్ ప్రభుత్వ నిర్ణయంలో మార్పుజరగలోదని అధికార వర్గాలవారు పేర్కొంటున్నారు.

పాకిస్థాన్ నూతన రాజ్యాంగం

నేడే అయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 28

రేపు సాయంత్రం రేడియో ప్రసంగంలో ప్రకటించనున్న పాకిస్థాన్ నూతన రాజ్యాంగంలోని విధానాంశాలను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు దేశం నలుమూలలనుంచి వచ్చిన పత్రికా సంపాదకులకు స్థూలంగా వివరించారు.

రేపు ఉదయం తిరిగి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకొనే ముందు సమగ్రంగా పరిశీలించే నిమిత్తం పత్రికా సంపాదకులకు ముసాయిదా రాజ్యాంగం ప్రతులను నేడు అందజేశారు.

అయూబ్‌ఖాన్ పత్రికల సంపాదకులతో జరిపిన గోష్ఠిలో పాకిస్థాన్, కేంద్ర మంత్రులు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు (తూర్పు పశ్చిమ పాకిస్థాన్) ప్రధాన కార్యదర్శులు కూడా హాజరైనారు.

ప్రస్తుతపు పరిస్థితుల ప్రకారం అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, దేశీయ, విదేశీయ విలేఖరుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పే అవకాశం ఉండదు.

నూతన రాజ్యాంగాలను అత్యంత రహస్యంగానే ఉంచినప్పటికీ, విస్తృతాధికారురాతో అధ్యక్షుని పరిపాలన పద్ధతి (మంత్రివర్గపాలనా పద్ధతికి భిన్నంగా, అందులో ఉన్నట్టు అందరికీ తెలిసినవిషయమే.

తిర్మలగిరిలో రావూసాబ్ కలూరాం నిర్యాణ దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28

తిర్మలగిరి లాల్‌బజారు ప్రజలు కీర్తిశేషుడు రావూసాహెబ్ కలూరాం నిర్యాణ దినాన్ని జరిపారు. ఈ ఉత్సవాన్ని జరుపుటకు ఏర్పడ్డ సంఘంలో శ్రీయుతులు యమ్. ఆర్. శర్మ, హిరామాన్ రాధయాలాల్, అనంతరావ్ శర్మ ప్రభృతులు ఉన్నారు.

శ్రీ రావుసాహెబ్ ప్రతిమను చక్కగా అలంకరించిన మేజాపై ఉంచారు. దాదాపు రెండువేల మందికి అన్నదానం జరిగింది. తరువాత కీర్తనలు భజనలు, మొదలగునవి నిర్వహించడినవి.

పర్వత శిబిరంపై సదస్సు నిర్మాణం

నిడ్డీ, ఫిబ్రవరి 27

మంచుపర్వతాల జలవిద్యుత్, నీటిపారుదలపథకానికి కేంద్రంగాఉండే న్యూనాన్‌పేల్స్‌లో సముద్రమట్టానికి 4,000 ల అడుగులఎత్తున మానవనిర్మితమైన యురుంపీన్ సరస్సులో ఎగిలేపడనలు వాలుతున్నాయి, యాత్రికుల కోసం న్యూపాన్‌పేల్స్ ఎయిర్‌లైన్స్ వారు త్రివి వారాంతానికి పెద్ద ఎగిరే పడవలను కొన్నిటిని ఇక్కడికి తెస్తుంటారు, యిక్కడికి వచ్చినతరహాత పర్యాటకులు పడు రోజులపాటు సరస్సులో చేపలు పట్టడానికిగాని మంచు పర్వతాల్లో పథకాన్ని తిరిగిచూసే అవకాశంకానీ యివ్వబడుతుంది.

శ్రీ కాళేశ్వరిరావు మృతికి చేనేతనాయకుని సంతాపం

ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కోటయ్య ఒక సందేశంలో ఇలా ప్రకటించారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అస్తమించడంతో ఆంధ్ర రాజకీయాంబరము నుండి మహోజ్వల నక్షత్రమొక్కటి రాలిపోయింది.

భారతదేశ దాస్య శృంఖలా విచ్ఛేదనకై ప్రథమ శ్రేణిలో నిలచి పోరాడిన మహావీరుడు కాళేశ్వరరావుగారు.

అమరజీవులు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి, సీతారామయ్య, బులుసు సాంబమూర్తిగార్ల ఖాళీలు అట్లాగే వున్నాయి. ఈ నాడు శ్రీ. కాళేశ్వరరావుగారి అస్తమయంతో ఏర్పడిన ఖాళీ కూడా అట్లాగే వుంటుంది. ఈ ఖాళీలు పూర్తిచేయగల రాజకీయ దురంధరులు మనకు లేరనే చెప్పాలి.

శ్రీ కాళేశ్వరరావుగారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ దుఃఖ సముద్రమున మునిగివున్న వారి కుటుంబమునకు ఆంధ్రదేశ చేనేత పారిశ్రామికుల పక్షమున నాసానుభూతిని తెలియజేయుచున్నాను.

పొగాకు ఎగుమతుల సంతాప ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 28

అఖండ దేశభక్తులు, శాసనసభాధ్యక్షులైన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి మరణమునకు విజయవాడ ది కంట్రీ టుబాకో మర్చంట్సు అసోసియేషన్ వారు సంతాప సూచకముగా మొన్న 26వ తేదీన సంపూర్ణహర్తాల్ గావించారు.

సంతాపతీర్మానం

హైదరాబాదు, ఫిబ్రవరి 28

కాంగ్రెసు నాయకులు, సంఘసంస్కర్తలు భాషాభిమాని అయిన సాహిత్య పరులుఅయిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అకాల మరణమునకు చింతిస్తూ మొన్న 27 వ తేదీన శ్రీ కోటి నారాయణరావు అధ్యక్షతను శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంవారు సంతాపతీర్మానమును గావించారు. దీనిని కాళేశ్వరరావుగారి కుటుంబానికి అందజేయడమైంది.

కాంగ్రెస్‌కు ఆడపత్రైన పరిస్థితి

రాజస్థాన్ అసెంబ్లీలో అధికార పార్టికి 87, ఇతర పక్షాలకు 88 సానాలు

జయపూర్, ఫిబ్రవరి 28

రాజస్థాన్ అసెంబ్లీలోని 176 స్థానాలలో 87 స్థానాలు మాత్రమే అధికార పక్షమైన కాంగ్రెస్‌కు లభించటం. 88 సానాలు ప్రతిపక్షాలు స్వతంత్రుల కైవసంకావటం క్లిష్టపరిస్థితి ఏర్పడింది.

మిగిలిన ఒకే ఒక స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రత్యర్థులందరి కంటె అధిక సంఖ్యలో ఓట్లు లభించాయి. కాని చట్ట సంబంధమైన కారణాల వల్ల ఫలితం ప్రకటనను ఎన్నికల కమిషన్ నిలిపివేసింది.

మధ్యప్రదేశ్ మంత్రి విజయం

మధ్యప్రదేశ్ ఆర్థికశాఖ డిప్యూటి మంత్రి శ్రీ ఎమ్. పి. దబే అసెంబ్లీకి తిరిగి ఎన్నికయ్యారు.

గ్వాలియర్

మహారాణి విజయ రాజెసైంధ్య గ్వాలియర్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు 1,48,640 ఓట్ల మెజారిటితో ఎన్నికైనారు.

పశ్చిమ బెంగాల్ ఉపమంత్రి గెలుపు

(పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ)

ఫాన్సిదేవ నియోజక వర్గం నుంచి శ్రీ పెన్జింగ్ వాంగ్‌డి (కాం) గెలుపొందారు.

కొలిబిరా

కొలిబిరా నియోజక వర్గంనుండి జార్‌ఖండ్ అభ్యర్థి సుశీల్ కుమార్ భాగే గెలుపొందారు.

ప్రత్యర్థి స్వతంత్ర అమ్రిక్‌దాస్ సోరిన్ 17,464ఓట్ల తేడాతో ఓడిపోయారు.

గుజరాత్ అసెంబ్లీస్పీకరు విజయం

వాగ్రా నియోజకవర్గంనుండి గుజరాత్ అసెంబ్లీ స్పీకరు మన్‌సిన్‌జీ భాయిహెబ్ ఠాకూరు గెలుపొందారు. ప్రత్యర్థి స్వతంత్ర కన్న 3600ఓట్లు అధికంగా వచ్చాయి ఠాకూరుగారికి.

ఉత్తరప్రదేశ్ మాజీమంత్రి ఓటమి

ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌతం (కాంగ్రెస్) స్వతంత్రపార్టీ అభ్యర్థిచే ఓడిపోయారు.

ఝాన్సీ

ఝాన్సీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి. డా॥ సుశీలానాయర్ లోకసభకు గెలుపొందారు.

ప్రత్యర్థి అయిన కమ్యూనిస్టు పన్నాలాల్ శర్మ 11074 వోట్లతో వోడిపోయాడు.

బొంబాయి మంత్రి ఓటమి

పూర్వ బొంబాయి రాష్ట్ర డిప్యూటి మంత్రి శ్రీ బాబూభాయ్ జాన్‌భాయ్ కాంచే నియోజకవర్గం (అసెంబ్లీ)నుంచి స్వతంత్రపార్టీ అభ్యర్థిచే ఓడిపోయారు.

బరోడా

బరోడా పార్లమెంటరీ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి మహారాజా ఫతేసింగ్‌రావ్ గైక్వాడ్ గెలుపొందారు. వీరు తన ప్రత్యర్థి అయిన ఇండిపెండెంటు మిరాభాయ్ పటేల్‌ను లక్షానలభైవేల ఓట్ల తేడాతో ఓడించారు.

అహమ్మదాబాదు

అహమ్మదాబాదు సిటీ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి జనతా పరిషత్తు అభ్యర్థి శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ గెలుపొందారు.

ప్రత్యర్థి కాంగ్రెసు ఎస్. ఆర్. వాసవాదను 21వేల ఓట్ల తేడాతో ఓడించారు.

హెచ్. వి. కామత్ విజయం

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ వాసంగాబాద్ నియోజకవర్గంనుంచి లోకసభకు 18871 ఓట్లు మెజారిటీతో ఎన్నికైనారు.

బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుని గెలుపు

అస్సన్‌సాల్ నియోజకవర్గంలో పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ కమ్యూనిస్టు అభ్యర్థిని 8544 ఓట్ల తేడాతో ఓడించి లోకసభకు ఎన్నికైనారు.

బీహార్ పి. సి. సి. ఉపాధ్యక్షుని గెలుపు

[illegible]

సిద్పూరు నియోజకవర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డి.

అలగేశన్ ఎన్నిక

మదరాసు, ఫిబ్రవరి 28

తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఓ. వి. అలగేశన్, చెంగల్‌పట్ నియోజక వర్గం నుంచి లోకసభకు ఎన్నికైనారు. ఆయన ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి ఓడిపోయారు.

రక్షణశాఖ ఉపమంత్రి సుర్జిత్‌సింగ్ మజీతియా గెలుపు

కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సుర్జిత్‌సింగ్ మజీతియా తొరన్‌తారన్ నియోజక వర్గంనుంచి ముఖాముఖి పోటీలో కమ్యూనిస్టు అభ్యర్థిపై 1990ఓట్లు మెజారిటీతో గెలుపొందారు.

మహారాష్ట్ర అటవీశాఖ మంత్రి ఓటమి

ఔరంగాబాద్ జిల్లా బోకర్దాన్ అసెంబ్లీ నియోజకవర్గంలో మహారాష్ట్ర అటవీశాఖా మంత్రి శ్రీ బి. జి. గాయేమ పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ అభ్యర్థి శ్రీ బి. నరసింగరావు ఓడించారు.

రాజస్థాన్ స్వతంత్రపార్టీ అధ్యక్షుని ఎన్నిక

రాజస్థాన్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు మహారావ్ లక్ష్మణసింగ్ కాంగ్రెస్, సోషలిస్టు, కమ్యూనిస్టు అభ్యర్థులను ఓడించి రాష్ట్రఅసెంబ్లీకి ఎన్నికైనారు.

మహారాష్ట్ర ఉపమంత్రి ఓటమి

మహారాష్ట్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ మదన్ గోపాల్ అగర్వాల్‌ను, నాగవిదర్భ ఆందోళన సమితి నాయకుడు శ్రీ వి. యస్. దండేకర్ 15 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

జనసంఘం కార్యదర్శి వాజపాయ్ ఓటమి

లక్నో, ఫిబ్రవరి 28

జన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్, తన కాంగ్రెస్ ప్రత్యర్థి శ్రీ బి. కె. ధవాన్ చేత ఓడించబడ్డారు. ఈయన లక్నో లోకసభ నియోజక వర్గంనుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి 30,000 ఓట్ల మెజారిటి వచ్చింది.

మైసూరు అటవీశాఖ మంత్రి ఓటమి

మైసూరు రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ హెచ్. యస్. రుద్రప్పను పి. యస్. పి. అభ్యర్థి శ్రీ డి. పరమేశ్వరప్ప 5717 ఓట్లతేడాతో ఓడించారు. ఈ ఎన్నికలలో ఐదిన మైసూరు మంత్రులలో ఈయన ఆరవవారు.

మైసూరు రెవెన్యూ మంత్రి గెలుపు

మైసూరు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ కె. మంజప్ప కృష్ణసెరి నియోజక వర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి తిరిగి ఎన్నికైనారు.

అస్సాం రెవెన్యూ మంత్రి ఓటమి

బిజని నియోజక వర్గం నుంచి పి. యస్. పి. అభ్యర్థి శ్రీరామప్రసాద్ దాస్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ హరీశ్వర్ దాస్‌ను ఓడించి అసెంబ్లీ ఎన్నికైనారు.

దక్షిణాఫ్రికా సభ్యత్వం రద్దుకై సిఫారసు

సమితి ఆఫ్రికా ఆర్థిక వ్యవహారాల సంఘం తీర్మానం

అడ్డిస్ అబాబా, ఫిబ్రవరి 27

దక్షిణాఫ్రికాను బహిష్కరించ వలసిందిగా సమితి ఆర్థిక సాంఘిక మండలికి సిఫారసుచేస్తూ ఆఫ్రికాదేశాల ఐక్యరాజ్య సమితి ఆర్థిక సంఘం నిన్న ఇక్కడ తీర్మానించినది.

ఈ సమావేశంలో పాల్గొన్న 27 ఆఫ్రికా దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసినవి. బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, పోర్చుగల్, స్పెయిన్ దేశాలు తటస్థంగా ఉన్నాయి. దక్షిణాఫ్రికా ఈ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నది. గాంబియా సమావేశానికి హాజరు కాలేదు.

సంఘ కార్యదర్శి సమర్పించిన నివేదికప్రాతిపదికపై జాతి విచక్షణా విధానపు సాంఘిక, ఆర్థిక దుష్పరిణామాలపై సుదీర్ఘ చర్చ జరిపిన అనంతరం, ఈ తీర్మానాన్ని ఆమోదించటం జరిగి, జాతివివక్షతా విధానాన్ని అనుసరించు దేశాలన్నిటిని బహిష్కరించాలని కొన్ని ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులు సూచించారు.

కేరళలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు

కాంగ్రెస్ పి యస్ పి, సంయుక్త లేజిస్లేటివ్ పార్టి కార్యవర్గం పరిశీలన

త్రివేంద్రం, ఫిబ్రవరి 28

కేరళలో ఎన్నికలఫలితాలవల్ల ఏర్పడిన పరిస్థితిపై కె.పి.సి.సి. కార్యవర్గం కాంగ్రెస్, పి యస్.పి సంయుక్త లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం నేడు పరిశీలన జరిపినది.

కాని తుదినిర్ణయమేమీ జరుగలేదని కేరళ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీనాయకుడు శ్రీ ఆర్. శంకర్ వివరించారు

మణిబెన్ పటేల్ ఓటమి

అహమదాబాద్, ఫిబ్రవరి 28

ప్రస్తుత పార్లమెంటు సభ్యురాలు మణిబెన్ వల్లభాయ్ పటేల్ ఆనంద నియోజక వర్గంనుంచి లోకసభ పోటీలో ఓడిపోయింది. ఈమెపై పోటీ చేసిన స్వతంత్ర పార్టీ అభ్యర్థి గెలిచారు.

లాటరీలో కూడా కాంగ్రెస్ గెలుపు

బొంబాయి, ఫిబ్రవరి 28

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ఒక ఫలితాన్ని నేడు లాటరీ ద్వారా నిర్ణయించ వలసి వచ్చింది. లాటరీలో కూడా అదృష్ట దేవత కాంగ్రెస్‌నే వరించింది. మహద్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి సావంత్‌కు, పి.యస్. పి. అభ్యర్థి నబుంకేకు సరి సమానంగా ఓట్లు వచ్చాయి.

అప్పుడు రిటర్నింగ్ ఆఫీసర్ లాటరీ వేయగా కాంగ్రెస్ అభ్యర్థే గెలిచాడు.

అరబ్ లీగ్‌తో పాకిస్థాన్ మొర

కాశ్మీర్ పరిష్కారంలో సాయపడ వలసిందిగా అభ్యర్థన

కైరో, ఫిబ్రవరి 28

కాశ్మీర్ సమస్య విషయంలో ఒక పరిష్కారం కనుక న వలసిందిగా పాకిస్థాన్ అరబ్ పౌర సభ్యరాజ్యాలన్నిటికి లేఖలు పంపింది.

ఇక్కడ పాకిస్థాన్ రాయబారి కార్యాలయంవారు గతవారం ఆ లేఖలను అరబ్ రాజ్యాల దౌత్య ప్రతినిధులకు అందజేశారు.

అరబ్‌లీగ్‌లో కాశ్మీర్‌పై చర్చకు తన ప్రయత్నం ఫలించనందున, పాకిస్థాన్ ఈ విధంగా లేఖలు పంపడం జరిగిందని యిక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

రానున్న లీగ్ సమావేశంలో కాశ్మీరు సమస్యను లేవనెత్తడానికి పాకిస్థాన్ కృషి చేస్తున్నది. అయితే ఆ ప్రయత్నం నెరవేరేది, లేనిది తెలియడం లేదు.

క్యూబా ఫిర్యాదుపై చర్చకు భద్రతా మండలి నిరాకరణ

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 28

ఐక్యరాజ్య సమితి నియమావళిని అమెరికా ఉల్లంఘించినదని క్యూబా చేసిన ఫిర్యాదుపై పరిశీలన జరపటానికి భద్రతామండలి నేడు నిరాకరించినది.

ఎంటెంబా విషయంలో బ్రిటన్ ప్రతినిధి సూచనపై ఓటింగ్ జరుగగా రష్యా, రుమేనియా, ఘనా, ఐక్య అరబ్ రిపబ్లిక్ దేశాలు అనుకూలంగా ఓటుచేసినవి. అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, చైనా [నేషనలిస్టు], చిలీ, వెనిజులా, ఐర్లాండ్ దేశాలు తటస్థంవహించాయి.

అమెరికా రాజ్యాల మండలివంటి ప్రాంతీయ సంస్థలు అంశాలను అమలు జరపవారదనిఅధికారం భద్రతామండలికి మాత్రమే ఉన్నదనేది నేడు చర్చించిన విషయాలలో ప్రధానమైనది. పెక్కు ఆసియా, అగ్ర దేశాలు రష్యా కూటమి దేశాల ఈ అభిప్రాయంతో ఉన్నట్టు భావించటం జరుగుతున్నది.

నిరాయుధీకరణ సభకు భారత ప్రతినిధివర్గం

మీనన్ నాయకత్వం వహించే సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

మార్చి 14వ తేదీన జెనీవాలో ప్రారంభం కానున్న నిరాయుధీకరణ మహాసభలో భారత ప్రతినిధి వర్గానికి రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నాయకత్వం వహించే అవకాశాలు ఉన్నాయి.

18 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభలో ఇండియాకు కూడా సభ్యత్వం ఉన్నది. మహాసభ సమానిశాకి ఇండియా ప్రతినిధి వర్గాన్నవే నిర్ణయించే విషయంపై ఇక్కడ విదేశాంగ శాఖలో నేడు పరిశీలనలు ప్రారంభమైనప్పుడు శ్రీ మీనన్ నాయకుడుగా ఎన్నుకోవటం సంభవమని తెలిసినది.

జెనీవాలోని లావోస్ మహాసభలో భారత ప్రతినిధిగా ఉన్న శ్రీ ఆర్థర్ లాల్‌ను ప్రతినిధివర్గంలో సభ్యుడుగా చేర్చటం సంభవం. శ్రీ ఆర్థర్ లాల్ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు.

వోట్లలెక్కింపులో పేచీ

ఎలక్షన్ కమిషన్ దర్యాప్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

పంజాబ్‌లో తరన్ తరన్ నియోజక వర్గంలో వోట్లలెక్కింపుపై వచ్చిన పేచీ గురించి డెప్యూటి ఎలెక్షన్ కమిషనర్ శ్రీ పి. యస్. సుబ్రహ్మణ్యం సమర్పించిన నివేదిక పరిశీలించినమీదట, ఆ నియోజక వర్గం వోట్లను లెక్కపెట్టి ఫలితాలు ప్రకటించ వలసిందిగా రిటర్నింగ్ ఆఫీసర్‌ను కోరేందుకు ఎలెక్షన్ కమిషన్ నిర్ణయించింది.

తరన్ తరన్ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ ఆఫీసర్, అక్కడ నుంచి అసెంబ్లీకి, పార్లమెంటుకు పోటీ చేసిన అభ్యర్థులలో కొందరి వోట్ల లెక్కింపు కేంద్రంలో రగిలిన అలజడి మూలంగా వోట్లను లెక్కపెట్టడం ఆపుచేయాలని కోరినందున ఆ విషయంలో దర్యాప్తు జరుపవలసిందిగా ఎలక్షన్ కమిషన్ డెప్యూటి ఎలెక్షన్ కమిషనర్‌ను ఆదేశించడం జరిగింది.

తరన్ తరన్ పట్టణం పోలింగు స్టేషన్‌లో హఠాత్తుగా పోలయిన వోట్లలో 9351 వోట్లపై ముద్రి కనుపించ కపోవటం విశేషంగా ఉన్నది. అయితే ఎక్కువ వోట్లు పోలయిన మొదటి యిద్దరు అభ్యర్థుల మధ్య తొమ్మిదివేల వ్యత్యాసం ఉంటే కనుక పైన పేర్కొన్న పోలింగు కేంద్రంలో తిరిగి పోలింగు జరిగినప్పటికీ, ఎన్నిక ఫలితం విశేషంగా మారదు కాబట్టి, వోట్లు లెక్కించి, ఫలితం ప్రకటించ వలసిందిగా రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఉత్తరువులు జారీ. చేశారు

మహావీర్ త్యాగి విజయం

డేరాడూన్ పార్లమెంటరీ నియోజక వర్గంలో శ్రీ మహావీర్ త్యాగి [కాంగ్రెసు] జనసంఘం అభ్యర్థిని శ్రీమతి సుశీలాదేవిపై 74 వేల వోట్ల మెజారిటితో గెలుపొందారు,

రాజస్థాన్‌లో స్వతంత్రపార్టికి ఒకస్థానం

రాజస్థాన్‌లోని మాధోపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ కేసరీలాల్ లోకసభకు ఎన్నికైనారు. రాజస్థాన్ లోకసభ స్థానానికి [illegible] కైన తొలి స్వతంత్రపార్టీ అభ్యర్థి తయనే.

ఒకరినొకరు చక్కగా అర్థం చేసుకోడానికి

వైవాహిక జీవనములో భార్యాభర్తలు తమదైనందిన కుటుంబ సమస్యలను చక్కగా పరిష్కరించుకొనే మార్గాన్ని సూచించి, సహాయపడటం. క్రమబద్ధమైన గృహస్థ జీవన విధానపు లక్ష్యాలలో ఒకటి.

భార్యాభర్తలు యథార్థ విషయాలను అర్థంచేసుకొని, పరస్పరమూ సహానుభూతితో ఒకరికొకరు తోడ్పడినప్పుడే ఆ సంసారం ఆనందనిలయమౌతుంది.

మీకు సమీపంలోవున్న, ప్రభుత్వ పరిగణన పొందిన

కుటుంబ నియంత్రణ కేంద్రానికి వెళ్ళి సలహా పొందండి

వ్యాపారసరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ 4255

100 కిలోగ్రాముల తూం

బుధవారం 28-2-1962

సన్నబియ్యం పా	75 00	90-00
సన్నబియ్యం కొ	62 00	72 00
ముతక బి.	50 00	53 00
అక్కుళ్ళు	53 00	56 00
19 సం బి	56 00	59 00
గోల్డు		
24 సం బి.	70 00	75-00
యం కె కె బి.	70 00	72 00
మదురు బి	60 00	63 00
డి బి	66 00	67 00
కె 12	62 00	64 00
తెల్ల జొన్నలు	42 50	45 00
చట్టి	41 00	41 50
పచ్చ	86-00	87-50
పసుపు	115 00	118 00
పెసలు	45 00	50 00
ఎర్ర కందులు	35 50	38 50
మినుములు	64-00	68-00
పెసగలు	47-50	49-00
ఉలవలు	27-50	28-00
తెల్లం	25-00	35-00
మిరి	75-00	145-00
చింతపండు	57-00	100-00
ఉల్లిగడ్డ	8-00	13-50
గోధుమలు	62-00	66-00
కుసుమలు	46-00	51-00
నువ్వులు	110-00	135-00
అముదాలు	65-00	66-00
పెద్ద ఇలాచీ	78-00	82-00
పలుకు	104-00	105-00
చిన్న ఇలాచి		
పలుకు	76-00	81-00
పత్తి గింజలు	86-00	87-50
మాన 10 కి. గ్రా	18-75	19-00
పెద్ద కందిపప్పు	59-00	60-00
చిన్న కందిపప్పు	52-00	53-00
మిగప పప్పు	88-00	92-00
పెసర పప్పు	69-00	70-00
పెసగ పప్పు	68-00	70-00
శిరి పెసగ పప్పు	58-00	60-00
లంక పప్పు కొ.	47-00	48-00
ధనియాలు కొ.	65-00	68-00
ఇలాచిశాయ	70-00	

దెళ్ళుడి భూమయ్య నారాయణ

బెండి బంగారం నగల వర్తకులు
నిదంబరీ బజార్
ఫోన్ : 5260

తేజాపు బంగారం
10 గ్రా॥ లకు 122-75
కిహన్ మార్కు విళ్ళ
10 గ్రా॥ లకు 123-00
బెండి 1 కి లో 215-00
10గ్రాము 2-17
వెండి 95-00

బొంబాయిమార్కెట్

బొంబాయి ఫిబ్రవరి 28

ఖులియన్ :	
బెండి రెడి	213-00
జాయిదా	213-30
బంగారం రెడి	122-65
జాయిదా	122-75
సవరన్	96-75
పత్తిరెడి (కింటల్ ధర)	
బెంగాల్ రెడి	229 00 283-00
డాలేరా	213-00 219-00
బరిల్లా మార్చి	229-00 256-90
విజయాబోస్	259-00 298-00
మానెగింజల [వాయిదా]	
అమరావతి (మా)	174-75
వేరు పెసగ (ఎ)	241-50
అలిగ (మా)	88-78
వ్రత్తి గింజలు (ఎ)	105-50
మానెగింజలు [రెడి]	
వేరు పెసగ పెద్దవి (నిజాం)	47-00 47-75
కోరమాండల్	49-50
అలిగ (పెద్దవి)	41-50
(చిన్నవి)	40-00
అముదాలు (మద్రాసు)	85-00
పెద్దవి)	84-00
వేరు పెసగమానె రెడి	19-70
అలిగమానె రెడి	18-90
ఆముదం మొదటి	15-90
,, రెండవ రకం	15-60
కొబ్బరి మానె	26-37
మిరియాలు(,,)	166-00
పొదరసం	21-75
కర్పూరం (రెడి)	20-50
లవంగాలు	285-00
రాగిముక్క	604-00
సీసం	135-00

విమానప్రమాదంలో 23 గ్గురి మరణం

కారకాస్, ఫిబ్రవరి 27

నిన్నటి దినం, కారిబియన్ దీవిలో పోర్లామార్ వద్ద ఒక కొండ ప్రక్కన, వెనిజులా విమానం ఒకటి కూలిపోగా, విమాన సిబ్బంది ముగ్గురితో సహా 20 మంది ప్రయాణికులు యావన్మంది మరణించారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

చెయ్యేరులో కాంగ్రెసు విజయం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వల్లా వెంకటరావు చెయ్యేరు నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు

మొత్తం ఓటర్లు	75 560
పోలయినవి	53 560
శ్రీ వల్లా వెంకటరావు(కాం)	28 222
శ్రీ ఎ శ్రీరామచంద్ర వర్మ [ఇం]	5 160
శ్రీ పాండు కృష్ణమూర్తి [రిపబ్లిక్]	4 027
శ్రీ సి బుచ్చి కృష్ణమరాజు రాజు [ఇం]	21 151
చెల్లని ఓట్లు	2 082

కనిగిరి

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడైన శ్రీ షేక్ మౌలా సాహెబ్‌ను ఓడించి కనిగిరి నియోజక వర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు

భీమవరంలో కాంగ్రెసు విజయం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నాదెండ్ల వెంకటరామయ్య భీమవరం నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

వోట వివరాలు

మొత్తం ఓటర్లు	81 907
పోలయిన ఓట్లు	52,788
శ్రీ యస్.వి.రామయ్య[కాం]	25,694
శ్రీ వై. పోలిశెట్టి [కమ్యు]	22,302
శ్రీ యస్. వీరస్వామి[స్వ]	2,574
శ్రీ జి. రంగారావు [ఇం]	1,332
శ్రీ దానియేలు [ఇం]	874
చెల్లని ఓట్లు	1,121

లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డి పల్లి నియోజక వర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ గాలిపేటి విశ్వనాథరెడ్డి అసెంబ్లీకి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	58,717
పోలయినవి	46,182
శ్రీ జి. విశ్వనాథరెడ్డి[ఇం]	28,338
శ్రీ వి.వి.గోపాలరెడ్డి[కాం]	22,794
చెల్లని ఓట్లు	1,198

పొదిలిలో కాంగ్రెసు విజయం

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కాటూరి నారాయణస్వామి పొదిలి నియోజక వర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

మొత్తం ఓటర్లు	72 608
పోలైన ఓట్లు	50,810
శ్రీ కె. నారాయణస్వామి [కాం]	25,654
శ్రీ యస్.కాశిరెడ్డి [కమ్యూ]	22,051
శ్రీ ఎ. తిరుపతయ్య [జనం]	3,118
చెల్లని ఓట్లు	1,858

అచంట

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పడాల శ్యామసుందరరావు నలుగురు ప్రత్యర్థులను వోడించి,అచంట నియోజకవర్గంలో అసెంబ్లీకి ఎన్నికైనారు.

వోట్ల వివరాలు

మొత్తం ఓటర్లు.	65,588
పోలయిన వోట్లు.	49,098
శ్రీ పడాల శ్యామసుందరరావు (కమ్యూ).	25,306
శ్రీ దాసరి పెరుమాళ్ళు(కాం)	22,772
శ్రీ యం. నరసింహం (స్వతం)	495
శ్రీమతి గంటా భారతదేవి (కి.పబ్లి)	425
శ్రీ వర్ధనపు వెంకన్న (ఇం)	100
చెల్లని వోట్లు.	767

గోలుకొండ

స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ సుంకర అప్పలనాయుడు గోలుకొండ నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

వోట్ల వివరాలు

మొత్తం వోటర్లు	57,387
పోలయిన వోట్లు	38,249
శ్రీ సుంకర అప్పలనాయుడు (స్వ. పా.)	20,086
శ్రీ కోట నారాయణ (కాం)	14,064
శ్రీ అగుడు గౌరినాయుడు (కమ్యూ)	4,149
చెల్లని వోట్లు	1,845

మైలారం

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి గెలుపొందారు.

మొత్తం ఓట్లు	959639
పోలయినవి	30477
చెల్లనివి	2892
శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి (ఇం)	18312
శ్రీ శంకరయ్య (కాం)	7787
శ్రీ కె. గౌతమరావు (సోష)	4878

మ గళగిరి

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి. కృష్ణ గెలుపొందారు.

మొత్తం ఓట్లు	75865
పోలయినవి	53819
చెల్లనివి	1921
శ్రీ కృష్ణ (కమ్యూ)	28568
శ్రీ తమ్మ రంగారెడ్డి (కాం)	18417
శ్రీ కె. వి. సుబ్బయ్య (స్వ. పా)	9099
శ్రీ యమ్. నాగభూషణం (జ.న)	811

పోమవారం నాడు విజయవాడ పురవీధులగుండా ఊరేగింపుగా తీసుకొని వెళ్ళినప్పటి దృశ్యం

ఇండియా పరిశ్రమలకు అమెరికా ఋణసహాయం

47.6 కోట్ల రూపాయలు మంజూరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఇండియా తన పరిశ్రమలకు అత్యవసరమైన ముడిపదార్థాలను ఇతర పదార్థాలను కొనేందుకు నిమిత్తం అమెరికా 47 6 కోట్ల రూపాయలను భారత ప్రభుత్వానికి మంజూరు చేసినది.

అమెరికా ఇండియాకు ఇచ్చిన సంయుక్త-ఋణాలలో ఇది రెండవది. ప్రాజెక్టులకు కాక ఇతర వాటికై ఇచ్చిన ఋణాలన్నిటిలోకి ఇది పెద్దది. ఈ ఋణం భారతదేశానికి ఎంతో సహాయ భూతంకాగలదు. ఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ నేడు ఈ విషయాన్ని ప్రకటిస్తూ, గుజరాత్‌లోని కాంబేవద్ద నిర్మించనున్న 250,000 కిలోవాట్ల థర్మల్ విద్యుత్కేంద్రానికి 25 కోట్ల రూపాయలు, బొంబాయి ఆటోమొబైల్స్ లిమిటెడ్‌కు 1.4 కోట్ల రూపాయలు ఋణంగా అమెరికా మంజూరు చేసిందనికూడా తెలిపారు

మద్రాసులో మేన్ మాస్క్ థియేటర్ కార్యక్రమం

మద్రాసు, ఫిబ్రవరి 28

మేన్ మాస్క్ థియేటరు (నాటక సమాజం) వారు మద్రాసులో మార్చి 12 ఓ నీల్ నాటకం "ఓ వుల్డర్ నస్" ప్రదర్శనంతో కార్యక్రమం ప్రారంభిస్తారు.

ఈ ప్రదర్శనం మద్రాసు నాట్య సంఘం ఆధ్వర్యాన అన్నామలై హాలులో జరుగుతుంది.

మార్చి 13 న ఈ సమాజంవారు విలియమ్ సారోయన్ నాటకం "మైహార్ట్స్ ఇన్ ది హైలాండ్స్" ప్రదర్శిస్తారు. చివరి రోజు-మార్చి 15 న డోరెతీపారీ నాటకం "సన్‌రైజ్ ఎట్ కాంపొబెల్లో" వేస్తారు.

ఈ నాటకాలన్నీ అమెరికన్ గృహ జీవితాన్ని చిత్రించేవి. ప్రముఖ అమెరికన్ నాటక కర్తలు వ్రాసినట్టివి.

ఇరవైమందిగల ఈ మేన్ యూనివర్సిటీ నాటక సమాజం ప్రొఫెసర్ హెరాల్డ్ ఆర్. బ్రిక్ర్ నాయకత్వాన హైదరాబాదు నుంచి మార్చి 9 న మద్రాసు వస్తున్నారు. వీరు మద్రాసు నుండి మార్చి 16 న బయలుదేరి వెళ్లుతారు. ఈ సమాజంవారు నగరంలో ఉండగా కళాశాలల తదితర నాటక సమాజాలవారిని కలుసుకొని ప్రదర్శన పద్ధతులను గురించి పరస్పరం తెలుసుకొంటారు. స్థానిక నాటక ప్రదర్శనలను గూడా మేన్ బృందం వారు చూస్తారు.

ప్రతిభగల వాటినుంచి ఎంచుకోబడిన నటవర్గం గల ఈ మేన్ యూనివర్సిటీ విద్యార్థి నాటక సమాజం వారికి నటన, రంగస్థల నిర్మాణంలోనూ దుస్తుల అలంకరణ స్టేజి లైటింగులలోను చాలా నైపుణ్యం ఉన్నది. భారత పర్యటనకు రాబోయేముందు ఈ దేశ చరిత్ర సంస్కృతి గురించి వీరు బాగా తెలుసుకున్నారు.

గోవాకు కొత్త చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్

పాంజిమ్, ఫిబ్రవరి 28

గోవా చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్న శ్రీ ఆర్. పి. నరోన్హా ఆ పదవిని విరమించి మార్చి ఒకటవ తేదీనాడు మధ్యప్రదేశ్‌కు తిరిగివెళ్ళి అక్కడ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా తమ పూర్వపు పదవిని చేపడతారు.

నాగపూర్ మాజీ కలెక్టర్ ప్రస్తుతం పాంజిమ్‌కు హెడ్ క్వార్టర్స్ సివిల్ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్న శ్రీ డి. హెచ్ చేక్ ముఖ్ నరోన్హానుంచి చార్జి తీసుకుంటాడు.

మాసర్ తారా సింగ్ నియోజకవర్గంలో తిరిగి ఓట్లు లెక్కింపు

అమృతసర్, ఫిబ్రవరి 28

పంజాబ్‌లోని తరన్ తరన్ అసెంబ్లీ లోకసభ నియోజకవర్గంలో 14 బాలట్ పెట్టెలలోని పత్రాలను తిరిగి లెక్కించవలసిందిగా డిప్యూటీ ఎలక్షన్ కమిషనరు శ్రీ సుబ్రహ్మణ్యం ఆదేశించారు.

మొన్న ఓట్లులెక్కించే సమయంలో బాష్పవాయువు గొట్టం పొరబాటున క్రిందపడటంతో పరిమళిన అలజడులవల్ల ఓట్ల లెక్కింపు ఆగిపోయింది.

87 వ పోలింగు కేంద్రంలో మాత్రం తిరిగిపోలింగు జరుప వలసిందిగా ఆయన ఆదేశించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీనుంచి నిన్న ఇక్కడికి వచ్చారు. వచ్చి అశాలీల ఆరోపణలను పరిశీలించారు.

నియోజక వర్గమంతటా ఎన్నికలు తిరిగి జరిపే విషయాన్ని ఎలక్షన్ ట్రిబునల్. ఎలక్షన్ కమిషనర్ నిశ్చయించ వలసి ఉన్నదిగాని తన అధికారం లేదని అయన స్పష్టంచేశారు.

లోకసభ నియోజక వర్గమంతటా తిరిగి పోలింగు జరపడానికి వీలులేదని ఆయన అన్నారు.

గుజరాత్‌లో ప్రముఖ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు

రాష్ట్రీకమ్యూనిస్టు ప్రజాసోషలిస్ట్ పార్టీ కార్యదర్శుల ఓటమి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 28

గుజరాత్ శాసన సభకు ఈరోజు ప్రకటించబడిన ఫలితాలలో ఇద్దరు ప్రముఖ కాంగ్రెస్ అభ్యర్థులు ఉపమంత్రులు శ్రీ మణిలాల్ జీ ఓదేద్రా శ్రీ బహాదుర్ బాయ్ పటేల్, ప్రముఖ కార్మిక నాయకుడు ఈశ్వరీ దేశాయ్ ప్రభృతులు గెలుపొందారు.

రాష్ట్రీ కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్ట్ పార్టీ కార్యదర్శులు కూడా కాంగ్రెస్ అభ్యర్థుల చేతులో ఓడిపోయారు.

గుజరాత్‌లో మరొక ప్రత్యేకత చాలా నియోజక వర్గాలలో మూడు వేలు అంతకుపైగా వోటు చెల్లకుండా పోవటం.

గోవాలో స్టేట్ బ్యాంక్ శాఖల ప్రారంభం

ప్రస్తుతం నాలుగింటిని నెల కొల్పినట్లు చైర్మన్ వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 28

ప్రజలకు బ్యాంకింగ్ అవసరములను తీర్చుటకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోవాలో నాలుగు శాఖలను ప్రారంభించింది.

ఈ నాలుగు శాఖలు వాస్కోడగామా, మార్గోవా, మపుకా, చామన్లలో తెరువ బడునవి.

బ్యాంక్ చైర్మన్ శ్రీ పి. వి. రత్నపార్వతి ఈ విషయాన్ని షేర్ హోల్డర్ల సమావేశంలో తెలియ జేస్తూ ఇంతకు పూర్వమే జనవరి రెండవ తేదీనుండి గోవా రాజధాని పాంజిలో ఈ బ్యాంక్ శాఖ ఒకటి పనిచేస్తున్నదని తెలిపారు.

విజయవాడ ఉత్తర నియోజకవర్గం ప్రత్యేకత

విజయవాడ, ఫిబ్రవరి 28

ఉన్న వోటర్లంతా పోలింగ్‌లో పాల్గొని వోటు చేసిన ప్రత్యేకత విజయవాడ ఉత్తర నియోజక వర్గానికి దక్కింది.

భారతదేశమంతటిలో కూడా వోటర్లలో వోటింగ్‌లో పాల్గొన్న మొదటి నియోజకవర్గం ఇదే కావచ్చును.

ఈ నియోజకవర్గంలో మొత్తం వోటర్ల సంఖ్య 57948 వీరంతా వోటు చేశారు కాని 1059 వోట్లు మాత్రం చెల్లవని ప్రకటించ బడింది.

ఈ స్థానంనుంచి ప్రస్తుత శాసన సభ్యుడు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మరువళ్లపల్లిని ఓడించి కమ్యూనిస్టు అభ్యర్థి తమ్మిన పోతరాజు గెలుపొందారు.

భారత ముస్లింలీగ్ అధ్యక్షుని విజయం

మద్రాసు, ఫిబ్రవరి 28

భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నియోజక వర్గంనుంచి ఎన్నికయ్యారు.

[illegible] 28

వచ్చే ఐదేళ్ళకాలంలో రు. 194,000 లు ఖర్చుపెట్టి ఒక మత్స్య పరిశ్రమ శిక్షణ పాఠశాలను వీహార్ ప్రభుత్వం నెలకొల్పాలని ప్రతిపాదించింది.

రాజస్థాన్‌లో కాంగ్రెస్ మంత్రుల పరాజయ పరంపర

జయపూర్, ఫిబ్రవరి 28

రాజస్థాన్‌లో కాంగ్రెసు పార్టీకి స్వతంత్ర పార్టీలో జరిగిన తీవ్రమైన కలహ సమరంలో నెగ్గి, అధికారాన్ని చేపట్టుడానికి ఇప్పుడప్పుడే పూర్తి మెజారిటీ రాకున్నా మెల్ల మెల్లగా పుంజుకొంటున్నది.

176 స్థానాలుగల శాసన సభలో ఈ రోజు మధ్యాహ్నం వరకు ఫలితాలు ప్రకటించబడిన 145 స్థానాలలో 72స్థానాలలో కాంగ్రెస్ గెలుపొందగా ప్రతిపక్ష పార్టీలు ఇండిపెండెంట్లు 73స్థానాలు గెలుచుకొన్నారు. పూర్తి మెజారిటీ సంపాయించుటకు కాంగ్రెసుకు ఇంకా 17స్థానాలు కావడసి ఉన్నప్పటికీ ఇంకా 31స్థానాలలో ఫలితాలు ప్రకటించబడవలసి యున్నది.

స్వతంత్రపార్టీ చాలా స్థానాలలో ఓడిపోయినప్పటికీ జయపూర్ ప్రాంతంలో ఏక్కువస్థానాలు గెలుచుకొన్నందున ఇప్పటివరకు 27స్థానాలు సంపాయించింది. శాసనసభలోపోగా కమ్యూనిస్టులకు ఒకేస్థానం ఉన్నప్పటికీ ఈసారి మాత్రం కమ్యూనిస్టులు 5స్థానాలు గెలుచు కున్నారు. జనసంఘం 12స్థానాలు సంపాయించింది.

ఆర్. ఆర్. సి. సోషలిస్టులు, ప్రజాసోషలిస్టులు వరుసగా మూడు, ఐదు, రెండు స్థానాలు గెలుచుకొన్నారు. స్వతంత్రులు ఇప్పటివరకు 19స్థానాలు గెలుచుకొన్నారు. వీరిలో ఎక్కువమంది జోద్ పూర్ ప్రాంతంనుండి గెలుపొందారు.

కాంగ్రెస్ అభ్యర్థులలో ఆరుగురు మంత్రులేకాక జయపూర్ నగరంలో మూడు నియోజకవర్గాలు జనసంఘానికి పోవటం వలన కాంగ్రెసుకు చాలా నష్టం వాటిల్లింది.

ఛెస్టర్ బౌల్స్ కాలనాల్ పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ప్రెసిడెంట్ కెన్నెడి సలహాదారు శ్రీ చెస్టర్ బౌల్స్ నిన్న మధ్యాహ్నం ఢిల్లీనుంచి బయలుదేరి కాలనాల్‌కు వెళ్ళారు. ఆయన నాలుగురోజుల పాటు రాజధానిలో గడిపారు.

అమెరికా రాయబార కార్యాలయోద్యోగులతో పాటు, ఇండియాలో అఫ్ఘనిస్థాన్ రాయబారి జోరల్ మహమ్మద్ ఉమర్ ఆయనకు విడ్కోలు చెప్పారు

కాంగ్రెస్ పట్ల ప్రజల ఆదరాభిమానాలు

ఎన్నికల ఫలితాలు నిదర్శనమని చవాన్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 28

రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని బట్టి చూస్తే ప్రజలు తిరిగి కాంగ్రెసుకు అధికారం అప్పగించారని ఇది చాల హర్షించదగ్గ విషయమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు

సంస్థ మీద విశ్వాసంతో సంతోషంగా ప్రజలు చేకూర్చిన విజయాన్ని నమ్రతతో స్వీకరించాలనీ, తిరిగి నూతనోత్సాహంతో వారికి సేవ చేయటానికి ఉవ్విళ్ళూరించాలని కాంగ్రెసువాదు లందరినీ శ్రీ చవాన్ కోరారు. సమైక్యతతో అభ్యున్నతిని సాధించటం అవసరమని శ్రీ చవాన్ ఉద్బోధించారు.

ఎన్నికలలో ప్రతిపార్టీలకు చెందిన మన సహచరులెందరో ఓడిపోయారు. ప్రచార సందర్భంలో అనేక సందర్భాలలో పార్టీల మధ్య అభ్యర్థుల మధ్య విధానాలపై తీవ్ర విమర్శలు వాగ్యుద్ధాలు జరిగి ఉండవచ్చు, అయినప్పటికీ అన్ని పక్షాల వారి సహకారాన్ని పొంది రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చెయుట అవసరం "దేశ భవిష్యత్తును దృష్టియందుంచుకొని శాసన సభకు తిరిగి ఎన్నికైన అభ్యర్థులు, ఎన్నికొని అభ్యర్థుల సహకారాన్ని కూడా తీసుకొని దేశ శ్రేయస్సుకు పాటుపడటం అవసరమని" శ్రీ చవాన్ ఇదాటిం చారు.

కాంగ్రెస్ సంస్థ యెడల ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు వారి విశ్వాసానికి శ్రీ చవాన్ కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రానికి సేవ చేయుటకే పార్టీ అంకిత మవుతుందని తెలియ జేశారు.

మద్రాసు రాష్ట్రంలో సగటున 70 శాతం పోలింగ్

మద్రాసు, ఫిబ్రవరి 28

ఈ సాధారణ ఎన్నికలలోమద్రాసు రాష్ట్రి మొత్తంలో 70 శాతం పైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.

మొత్తం పోలయిన ఓట్లలో 4 శాతం చెల్లకుండా పోయాయి.

201 అసెంబ్లీ స్థానాలలోని 182 లక్షల ఓటర్లలో 127 లక్షలకు పైగా ఓటు చేశారు.

4 లక్షల 9 వేల ఓట్లు చెల్లలేదు.

యుగోస్లావియా 'టిటో' గనిలో ప్రేలుడు

54 మంది దుర్మరణం

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 28

యుగోస్లావియా టుజ్లా ప్రాంతంలో బిరోలిక్ "టిటో" గనిలో సంభవించిన ప్రేలుడు ఫలితంగా 54 మంది చనిపోయారనీ, జాడతెలియని మరొక ఆరుగురుకూడా చనిపోయినట్లే భావించబడుతున్నదనీ ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

గనిలోఉన్న 180 మందిలో 128 గాయపడి వెంటనే హాస్పటల్ లో చేర్చబడ్డారని తరువాత ముగ్గురు మరణించారని ఈ వార్తలు తెలుపుతున్నాయి.

ధేబర్ గెలుపు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 28

కేంద్రమంత్రి మనూభాయ్ షా జాంనగరు నుండి, మాజీకాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్. ధేబరు భావనగరు నుండి లోకసభకు ఎన్నికైనారు.

పై రెండు నియోజక వర్గాలలోని పట్లలెక్కింపు నేడు పూర్తయింది వివరాలు రేపుతెలుస్తాయి.

స్వతంత్ర అభ్యర్థి మర్యభాయ్ జోషీని 78వేల ఓట్ల తేడాతో మనూభాయ్ షా ఓడించారు.

ఇండిపెండెంటు అభ్యర్థి ఎన్. ఎల్. మెహతాను 40వేలఓట్ల తేడాతో ధేబరు ఓడించారు.

సికిందరాబాద్ కంటోన్‌మెంట్ బోర్డు అధ్యక్షుని పదవీ విరమణ

సికిందరాబాద్, ఫిబ్రవరి 28

సికిందరాబాద్ కంటోన్‌మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎస్. ఎస్. మాలిక్ పదివినుంచి విరమిస్తున్న నేడు బోర్డు సమావేశంలో తెలిపారు.

మున్ముందుకూడా సభ్యులందరూ పరస్పర విభేదాలను విస్మరించి కలసికట్టుగా కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యక్షుడు శ్రీ బి. రామచందర్, సభ్యుడు శ్రీ బి. హిరాలాల్ ప్రసంగిస్తూ బ్రిగేడియర్ మాలిక్ సేవా నిరతిని కొనియాడారు.

నేడే 3-15 గంటలకు మ్యాట్నీతో బ్రహ్మాండమైన విడుదల

సాగర్ (హైదరాబాదు) | మనోహర్ (సికిందరాబాద్)

నేడు ఆటల సమయాలు : 3-05, 6-30, 9-45.
రేపటి నుంచి రోజు 3 ఆటలు : 2-30, 6-00, 9-45.
ఆదివారంనాడు అర్ధరాత్రి 1-30 ప్రత్యేక ఆట గలదు.

★ రాజరాజేశ్వరి (వరంగల్)
★ వెంకటలక్ష్మి (ఖమ్మం)
★